కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
అమోఘమైనఆయుర్వేదమందు. సర్వరోగములను నివారించుటకు, స్వస్థతి చేకూర్చుటకు దక్కని టానిక్, దరముల బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం,వగైరా రోగములకుబాగా పనిచేస్తున్నది
కవిరాజ్
ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లోయర్ చిట్ పూర్ రోడ్, కలకత్తా-1.

ఆంధ్రపత్రిక

30/092

RESEARCH CHEMICAL LABORATORIES · MADRAS-4 · BANGALORE-3
ఐరిస్ సిరాలు ఫౌన్ టెన్ కలములకు చాల మంచివి.
రిసర్చి కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 160 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 10-9-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

ఆహార పరిస్థితి: పార్లమెంటులోని అన్ని పార్టీలసభ్యుల సమావేశం

ఈ నెల 11 న జరుగుతుందని లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: దేశంలో ఆహార పరిస్థితిని చర్చించేందుకు, సెప్టెంబరు 11 న పార్లమెంటులోని అన్ని పార్టీల సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశం జరపాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ, 25 లేక 30 మంది సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు.

అవసరమనుకొంటే, లోక్‌సభలోకూడా ఆహార పరిస్థితిపై రెండుగంటలపాటు చర్చించవచ్చని, ఇట్లా చర్చ జరక్కుండా అడ్డు తగలాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఎంత మాత్రమూ లేదని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

"ఈ విషయంలో ప్రత్యేక ఆసక్తిగల అన్ని పార్టీల సభ్యులూ సహకరిస్తారని ఆశిస్తున్నాను. వారి సహకారాన్ని పంతోషంగా స్వీకరిస్తాం. ఆహార పరిస్థితిపై, మూడ్డ ఉన్నత సమాచారం యాబత్తూ వారికి తెలుపుతాం; వారు చేసే సూచనలను జాగ్రత్తగా వింటాం" అనికూడా ప్రధానమంత్రి అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఆహారపరిస్థితిపై ప్రతిపక్ష సభ్యులు లోక్‌సభలో ప్రతిపాదించదలచిన విరామతీర్మానాలను అనుమతించదలచ్చాలేదా అని మీమాంస ప్రారంభించిన కొలది గంటలలోనే, శ్రీ నెహ్రూ ఈ ప్రకటన చేశారు.

సభాపతి (శ్రీ అనంతశయనం అయ్యంగార్ విరామ తీర్మానాలను (శ్రీ సి. పేనూ, ప్రభుత్వం ప్రతిపక్షనాయకులతో మాట్లాడి వారిని సంతృప్తిపరచాలని సలహా ఇచ్చారు.

ఇందుకు అంగీకరిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారు.

"ఆహార పరిస్థితిపై ఈ సభలోని అన్ని పార్టీలసభ్యులతోనూ, ప్రభుత్వం ఇష్టాగోష్ఠిగా సంప్రదించాలని, చర్చ సందర్భంలో మీరు (సభాపతి) సూచించారు. మేము సంతోషంగా ఆపనిచేస్తాం. వాస్తవానికి ఇదివరలో మీరొప్పగిన సలహా ప్రకారం, నేను ఈసభలో కొందరు ప్రతిపక్షాల నాయకులను ఆహ్వానించాను; రాజ్యసభలోని ప్రతిపక్షాల నాయకులనుకూడా పిలిచాను. మొట్టమొదటిసారిగా (శ్రీ శుక్రవారం మేము సమావేశమై, ఆహార పరిస్థితి గురించి ఇష్టాగోష్ఠిగా చర్చించాము. ఈ మధ్యాహ్నంకూడా మళ్ళీ కలుసుకొన్నాం. ఇది నిరంతరంసాగే సంఘం మాదిరిగా ఉంటుంది. ప్రస్తుత పరిస్థితి నేగాకుండా, దీర్ఘకాలిక పరిష్కార మార్గాలనుకూడా ఎప్పటికప్పుడూ ఆలోచిస్తూఉండాలని మా ఉద్దేశ్యం. నియమనిబంధనలకు కట్టుబడి చర్చించడం కంటే, ఇట్లా ఇష్టాగోష్ఠి సమావేశాలవల్ల జరపడం మంచిదని, చర్చలు సుళువుగా జరుగుతాయని మాకనిపించింది. ఈ రెండురోజులచర్చలలోనూ, సభ్యులు తమ తమ అభిప్రాయాలు తెలపడంవల్ల చాలా మేలుకలిగిందని వ్యక్తిగతంగా నేను భావిస్తున్నాను. మేము తెలిపిన సమాచారంవల్ల, ఈ సమావేశాలలో పాల్గొన్న సభ్యులకూడా లాభించేఉంటుందని నా నమ్మకం" అని ఇష్టాగోష్ఠి సమావేశాలలో చర్చల సంఘం అడపాదడపా సమావేశం అవుతూనే ఉంటుంది."

మీ సలహా ననుసరించి, అన్నిపార్టీలకు చెందిన 25 లేక 30 మంది సభ్యులతో సెప్టెంబరు 11 వ, ఇంతకన్నా విస్తృతమైన సమావేశం జరపాలని మేము నిశ్చయించాము. ఇది పరస్పర విరోధంగలవారిని ఆహ్వానించి ఉంచేవాణ్ణి, కాని కేవలం నేనొక్కణ్ణికి ఒకమహావ్యక్తి (పార్టీ ప్రధాని) వస్తున్నందున వీలు కాలేదు."

"ఆహార పరిస్థితి దక్కుబరదడానికి ఇదివరకు ఏంచేసింది, ఇప్పుడు ఏం చేస్తున్నదీ, ఆ సమాచారం యాబత్తూ తెలిపి, వారివారి అభిప్రాయాలు నూరదవలు తెలుసుకొని చర్చిస్తుంది."

లోక్‌సభలో చర్చకు అవకాశం

విరామ తీర్మానాలను సభలో ప్రతిపాదించ నివ్వాలా వద్దా అనే విషయంపై ఉదయం జరిగిన చర్చను మధ్యాయిగా ప్రస్తావిస్తూ "రాజ్యాంగ సంబంధమైన, లేదా న్యాయశాస్త్ర సంబంధమైన విషయాలపై ప్రభుత్వం ఏమీ చెప్పజాలదు. ఆపని చేయవలసింది సభాపతి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

"అయినా కేవలం శాంతిభద్రతల విషయంగా, దీన్ని చర్చించరాదన వాకు తోస్తున్నది. ఆహార పరిస్థితిపై చర్చ న్యాయనిబంధనల అర్థాన్ని తు. చ. తప్పకుండా పాటించాలని ప్రభుత్వం అనుకోడంలేదు. కాబట్టి సెప్టెంబరు 11 న ఇష్టాగోష్ఠి సమావేశం అయిన తర్వాతకూడా ఆహార పరిస్థితిపై చర్చ జరగడం అవసరమని మీరు (సభాపతి) గాని, లేక ఈ సభవారు గాని భావించేట్లయితే, వీలైనరోజున రెండు గంటల సేపు ఈ చర్చ ఏర్పాటు చేయాలని మేము ఆడుగుతాం."

కొందరు సభ్యులు: రెండు గంటలు ఎందుకూ చాలదు.

ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతంలో ఆహారపరిస్థితి సంగతి చెబుతూ "ఇటీవల అక్కడికి వెళ్లి వచ్చినలోక్ సభ సభ్యులు కొందరు పంటలు అద్భుతంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. క్రితం రెండు మూడు రోజులలోనూ ఆప్రాంతంలో ముంచిపర్వంపడింది. ఈ ఏడుపంట

(శ్రీ వ పేజీ చూడుడు)

అమెరికాలో మొరార్జీ

డల్లెస్ ప్రభృతులతో మంతనాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 8: భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు అమెరికా పెద్దలను చాలా మందిని కలుసుకొని, భారతదేశం ఆర్థిక పరిస్థితివిషయాన్ని, అమెరికా ఇచ్చే అప్పులనుగూర్చి చర్చించారు.

ఇవ్వాళ ఈయన ముందుగా అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకు అధ్యక్షుడు శ్రీ క్యాముల్ వాకర్‌లనుకున్నారు. ఆతర్వాత అమెరికా వ్యవసాయమంత్రి శ్రీ ఎజ్రాటెఫ్ట్‌తో మాట్లాడారు. ఆ తదనంతరం అమెరికా వాణిజ్యశాఖ తాత్కాలిక మంత్రి శ్రీ వాల్టర్ విలియమ్స్‌ను చూచారు. తరువాత అమెరికా విదేశాంగశాఖకు వెళ్ళి, అక్కడ శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్‌తోను విలియం కాంట్రీతోను మంతనాలు సాగించారు.

ఆ తర్వాత ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు చేసిన విందుకు వెళ్లారు. నిన్న శ్రీ దేశాయ్ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడైన బ్లాక్‌తో మాట్లాడారు. బ్యాంకు ఇతర ఉద్యోగులతోకూడా మాట్లాడారు.

ఈ విందు ముగిసిన తర్వాత శ్రీ దేశాయ్ అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జాకోబ్ వస్‌ను కలుసుకున్నారు. ఆతర్వాత తిరిగి అమెరికా విదేశాంగశాఖకువచ్చి శ్రీ డల్లాస్ డిల్లాన్‌తో మాట్లాడారు. శ్రీ డిలాన్, అమెరికా విదేశాంగశాఖ ఆర్థిక వ్యవహార విభాగం ఉపకార్యదర్శి.

శ్రీ డల్లెస్‌తో శ్రీ దేశాయ్ 80 నిమిషాలసేపు మాట్లాడారు. ఈ సందర్భంలో అనేక విషయాలనుగూర్చి తాము చర్చించామని శ్రీ మొరార్జీ ఆ తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

మొరార్జీ వివరణ

వాషింగన్, సెప్టెంబరు 9: భారత ప్రజలనుగూర్చి, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూనుగూర్చి అమెరికాలో ఒక పత్రికతాను అన్నట్లు ప్రకటించిన ఉదంతం సరియైందికాదని, నేను అన్నమాటలను, అన్నట్లుగా ఆ పత్రిక ప్రకటించిందలేదని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

"మా అందరికీ శ్రీ నెహ్రూ అంటే గట్టి విశ్వాసంవుంది. దేశంలో అంతా గూడా ఆయనయందు విశ్వాసాన్ని వుంచుతున్నారు. అమితమే ధారణ అంటైనా గూడ, నెహ్రూ, మంచివినయం గలవనిపిస్తే. మేము శేముషీ వివరాన్ని ఎంతో మెచ్చుకుంటాము అన్నారు.

సరిహద్దు సమస్యలపై ప్రధానుల సంప్రదింపులు

పంచదార ఉత్పత్తి ధర తగ్గించాలి

రాజ్యసభ సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: పంచదార ధర విపరీతంగా ఉన్నదనీ, దీనిఉత్పత్తి ధర తగ్గించడానికి ప్రభుత్వంతగిన చర్యలు తీసికోవాలనీ రాజ్యసభలో పంచదార ఎగుమతి అభివృద్ధిబిల్లుపైజరిగిన చర్చలో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ఈ ఉత్పత్తి ధర అధికంగా ఉండడంవల్ల కలుగుతున్న ఫలితం ఆందోళనకరంగా ఉన్నదని రెవెన్యూ, పౌరసరఫరాశాఖ మంత్రి శ్రీ యం. సి. షా, ప్రభృతులు అన్నారు. ఏళ్ళవేలన్నుల పంచదారను ఎగుమతి చేసే ప్రయత్నంలో రు 140 లక్షల మేరకు విదేశీయదాయలు అధికభరలు చెల్లిస్తున్నారనీ, ప్రభుత్వానికి రు 180 లక్షలు నష్టం వస్తోందనీ అన్నారు.

పంచదార ఉత్పత్తిధరను తగ్గించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని చర్చకు సమాధానం ఇస్తూ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ధామస్ అన్నారు. చెరకుపంట అభివృద్ధికి రాష్ట్రాలలో అనేకపథకాలు అమలుచేస్తున్నారనీ, కేంద్రం ముందరాఇస్తోందనీకూడా ఆయన తెలిపారు.

బిల్లును రాజ్యసభ ఆమోదించింది. దీనిని లోక్‌సభ పంపి ఇదివరలోనే ఆమోదించింది.

అనంతరం కేంద్ర అమ్మకంపన్ను (రెండవ సవరణ)బిల్లును రాజ్యసభ పరిశీలిస్తోంది.

టుపా విమానానికి ప్రమాదం

మానంబాకం విమానాశ్రయంలో

మద్రాసు, సెప్టెంబర్ 9: భారత వ్యోమయాన సంస్థ తాలూకు కాంతి టుపా విమానం నిన్నరాత్రి మద్రాసు నుండి బయలుదేరగానే మీనంబాకం విమానాశ్రయంతట్టి బలవంతంగా దిగి విమానాల గాడితప్పి దెబ్బతిన్నది.

అప్పుడు రెండు డబ్బాలా విమానాలు టపాను తీసుకొని వెళ్లాయి. విమాన చోదకులు, ప్రయాణీకులు భద్రంగానే వున్నారు.

ప్రాథమిక విచారణ విమానానికి సంభవించిన నష్టం గూర్చి అందజాలదుగుతోంది. ఈ సంఘటన సందర్భంలో బొంబాయినుండి ఏరియామే నేజరు కాప్టెన్ డి. ఎ. సమంత్ ఇవ్వాళ ఉదయం మద్రాసుకు వచ్చారు.

రష్యాకు అమెరికా ఉత్తరం

వాషింగ్టన్, సెప్టెంబర్ 8: హఠాత్తుగా దాడులు జరక్కుండా చూచేందుకుగాను, సాంకేతికమైన సమాలోచనలు ప్రారంభించాలని తాము వ్రాసిన ఉత్తరానికి జవాబు పంపవలసిందిగా అమెరికా, రష్యాకు నేడు ఒక ఉత్తరం వ్రాసింది.

ఢిల్లీకి శ్రీ నూన్ రాక: నెహ్రూ స్వాగతం

కాశ్మీరుపైకూడా చర్చలు జరిగే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: భారత, పాకిస్తాన్ ప్రధానమంత్రులు నేటి మధ్యాహ్నం సరిహద్దు సమస్యలపై సంప్రదింపులు ప్రారంభించారు.

పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ నేటిఉదయం 11-20 గంటలకు పాలం విమానాశ్రయంలో దిగారు. ఈయనకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, విదేశాల రాయబారులు, పౌర, సైనిక శాఖల ఉన్నతోద్యోగులు స్వాగతం ఇచ్చారు.

తాము ఢిల్లీకి వచ్చిన ఉద్దేశం నెరవేరగలదనే ఆశిస్తున్నానని శ్రీ నూన్ అన్నారు.

భారత, పాకిస్తాన్ జాతీయ పతాకలతో అలంకరించిన పాకిస్తాన్ వైమానికశాఖ ప్రత్యేక విమానంలో శ్రీ నూన్ వచ్చారు. విమానంనుండి ఈయన దిగగానే శ్రీ నెహ్రూ కరచాలనం చేశారు. శ్రీ నూన్‌వెంట ఆయన సతీమణి బీగంనూన్, సలహాదార్లు వచ్చారు.

అధికారులతోపాటు ప్రధాని కి స్వాగతం ఇచ్చేందుకు విమానాశ్రయానికి అనేకమంది ప్రజలుకూడా వచ్చారు. విమానాశ్రయాన్ని భారత, పాకిస్తాన్ పతాకలతో అలంకరించారు.

కేంద్ర మంత్రులను శ్రీ నూన్‌కు ప్రధాని శ్రీ నెహ్రూ పరిచయం చేశారు. అనంతరం సైనిక, నౌకా, వైమానికదళాలు సమర్పించిన గౌరవాభివందనను స్వీకరించారు. ఈ సమయంలో భారత, పాకిస్తాన్ జాతీయ గీతాలు పాడారు.

అనంతరం శ్రీ నూన్ దంపతులను రాయబారులకు, ఇతర ఉన్నతోద్యోగులకు పరిచయంచేశారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ నూన్ ఇలా అన్నారు. "ఢిల్లీ వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉంది. నాకు ఇక్కడ అనేకమంది మిత్రులున్నారు. మీ దేశంలో నేను చాలా సంవత్సరాలపాటు ఉన్నాను. పాతస్నేహితులను కలిసికొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇక్కడకు నేను వచ్చిన ఉద్దేశం సఫలం కాగలదనే ఆశిస్తున్నాను."

అనంతరం విమానాశ్రయంనుండి శ్రీ నెహ్రూతో కలిసి కారులో శ్రీ నూన్ రాష్ట్రపతి భవనానికి బయలుదేరారు. శ్రీ నూన్ రాష్ట్రపతి భవనంలోనే ఉంటారు.

ఈ రోజు మధ్యాహ్నం ప్రధాన మంత్రులు సంప్రదింపులు ప్రారంభించారు. శ్రీ నూన్ ఢిల్లీలో రెండు రోజులు ఉంటారు. నేటి సాయంకాలం శ్రీ నూన్‌కు పాకిస్తాన్ హైకమిషనరు విందు చేస్తారు.

కాశ్మీర్ పైకూడా చర్చ?

భారత, పాకిస్తాన్ ప్రధానమంత్రులు కలిసికొని రెండేండ్లు అయింది. 1956 లో లండన్‌లో జరిగిన కామన్వెల్త్ ప్రధానమంత్రుల సమావేశంలో శ్రీ నెహ్రూ, పాకిస్తాన్ ప్రధాని చౌదురి మహమ్మదాలీ కలిసికొన్నారు. క్రిందటివారం పాకిస్తాన్ పార్లమెంటులో మహమ్మదాలీ చేసిన ప్రకటన వల్ల ఆ సమావేశంవల్ల ఫలితం లేదని తేలింది. పైగా ఆనాటినుంచీ ఉభయ దేశాలు మరింత దూరమయ్యాయని అంటున్నారు.

ప్రస్తుతం జరిగే సమావేశంలో ప్రధానంగా సరిహద్దు సమస్యల నే చర్చించనున్నా ఇతర వివాదాల ప్రసక్తి రాకపోదని అనుకుంటున్నారు. వీటిలో ఒకటి కాశ్మీరుసమస్య. గత పదిసంవత్సరాలలో కన్నా ఈ సమస్య పరిష్కారం నేడు చాలా దగ్గరగా ఉంది. తిరిగి ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో ఈ చర్చలు ఆక్టోబరులో జరుగుతాయి.

భారత పాకిస్తాన్ ప్రభుత్వాలు ఏ-విషయాన్ని చర్చించదలచినా

(శ్రీ వ పేజీ చూడుడు)

పోలీసుచే ప్రజాసోషలిస్టు సభ్యుల గెంటివేత

ఉత్తరప్రదేశ్ శాసనసభనుంచి

లక్నో, సెప్టెంబరు 8: ఉత్తరప్రదేశ్ శాసనసభలో సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్‌ను, మరో 14 మంది సభ్యులను శాసనసభనుండి పోలీసులు బయటకు తీసుకువెళ్ళిపోయారు. ఇలాంటి సంఘటన ఇంతవరకూ జరగలేదు.

ఆహార పరిస్థితిపై శ్రీ రాజ్ నారాయణ్ మాట్లాడుతూండగా ఆయనను మార్షల్ బలవంతంగా సభాపతి శ్రీ ఎ. జి. ఖేర్ ఆదేశించారు. కాని శ్రీ నారాయణ్ తమ ప్రసంగాన్ని ఆపు చేయలేదు. అంత శాసన సభనుండి వెళ్లిపోవలసిందిగా సభాపతి ఉత్తర్వు చేశారు. దీనినీ లక్ష్యం చేయకుండా ఉన్నందున శ్రీ నారాయణ్‌ను తోలగించవలసిందని మార్షల్‌ను సభాపతి ఆదేశించారు. మార్షల్ వచ్చి, సభనుండి వెళ్ళవలసిందని శ్రీ నారాయణ్‌ను కోరాడు. ఈ సమయంలో సభను పది నిమిషాలపాటు సభాపతి వాయిదా వేశారు.

అంత శ్రీ నారాయణ్ సభాపతి వేదికపై నిలబడి, తమ ప్రసంగాన్ని కొనసాగించారు. సుమారు అరడజను మంది పోలీసులు ఈయనను బయటకు తీసుకుపోయేందుకు పోలీసులను తీసుకు రావడానికి సభాపతి అనుమతి కొంతి నట్లు మార్షల్ తెలిపాడు.

ప్రజాసోషలిస్టు సభ్యులు పోలీసులను అడ్డగించారు. శ్రీ రాజ్ నారాయణ్‌ను, మరో 14 మంది సభ్యులను ఒక్కొక్కరినీ పోలీసులు ఎత్తుకుని సభ ఆవరణ గుమ్మంబయటకు తీసుకు వెళ్ళారు.

సభను వాయిదావేసిన సమయంలో

(శ్రీ వ పుట చూడుడు)

కాని ప్రజా సోషలిస్టు సభ్యులు 14 మంది పోలీసులను నిరోధించారు. అంత సభను మరోగంట వాయిదా వేశారు.

మార్షల్‌తో సంఘర్షణ

సాయుధ పోలీసులతో మార్షల్ ప్రవేశించాడు. "ఇంక్విలాబ్ జిందాబాద్", "ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలి" అనే నినాదాలు శాసన సభలో మార్మ్రోగాయి. మార్షల్‌తో శ్రీ రాజ్ నారాయణ్ సంఘర్షణకు దిగారు. ఎవరి 'ఉత్తర్వు'తో సభలో ప్రవేశించింది తెలియజేయమని మార్షల్‌ను ఆయన అడిగారు. పోలీసులతో మార్షల్ వచ్చేలోగా శ్రీ రాజ్ నారాయణ్ తమస్థానంలో కూర్చున్నారు. శ్రీ నారాయణ్‌ను బయటకు తీసుకుపోయేందుకు పోలీసులను తీసుకు రావడానికి సభాపతి అనుమతి కొంతినట్లు మార్షల్ తెలిపాడు.

ప్రజాసోషలిస్టు సభ్యులు పోలీసులను అడ్డగించారు. శ్రీ రాజ్ నారాయణ్‌ను, మరో 14 మంది సభ్యులను ఒక్కొక్కరినీ పోలీసులు ఎత్తుకుని సభ ఆవరణ గుమ్మంబయటకు తీసుకు వెళ్ళారు.

సభను వాయిదావేసిన సమయంలో

(శ్రీ వ పుట చూడుడు)

రూర్కేలా ఉక్కు కర్మాగారంలో డిసెంబరులో ఉత్పత్తి ప్రారంభం

కేంద్రమంత్రి సర్దార్ స్వరన్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: రూర్కేలాలో నిర్మాణమవుతున్న ఉక్కు కర్మాగారం వచ్చే డిసెంబరు ఆరంభంలో, అనుకొన్న దానికంటే కొంచెం ముందుగానే, ఉత్పత్తి మొదలు పెడుతుందిట.

ఉక్కు, గనులు, ఇంధనాల మంత్రి సర్దార్ స్వరన్‌సింగ్ ఇనుము ఉక్కులకు సంబంధించిన కాంగ్రెస్ పార్లమెంటరీ పక్ష స్థాయిసంఘం సమావేశంలో ఈ సంగతి చెప్పినట్లు తెలిసింది. భిలాయ్ ఉక్కు కర్మాగారం వచ్చే సంవత్సరం ఆరంభంలోనూ, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం 1959 ఉత్తరాయనంలోనూ ఉత్పత్తి ప్రారంభింపగలవని కూడా మంత్రి చెప్పినట్లు తెలిసింది.

ఈ మూడు ఉక్కు కర్మాగారాలూ ప్రభుత్వ యాజమాన్యక్రింద వుంటున్న సంగతి తెలిసిందే.

లోక్‌సభలో ప్రకటన

సర్దార్ స్వరన్‌సింగ్ ఇవ్వాళ లోక్‌సభలో ఈ మూడు కర్మాగారాల నిర్మాణం ఏ విధంగా సాగుతుందో వివరించుతూ ఒక దీర్ఘప్రకటన చేశారు. రూర్కేలా కర్మాగారంలో మొదటి కోక్ ఓవెన్ బాటరీని వెచ్చచేయటం నేడుదయం ప్రారంభమయి వుంటుందనీ, కోక్ ఉత్పత్తి ప్రారంభం కావటానికి ముందు ఇంచుమించు 6 వారాల పాటు ఇట్లా వెచ్చచేయటం అవసరమనీ, ఉక్కు కర్మాగారం పనిచేయటంలో ఇది తొలిదశ అనీ, ఇది సమాజంగా అందరికీ సంతోషం కలిగించవలసిన పట్టిదనీ ఆయన అన్నారు.

ప్రపంచంలో పెద్ద అణువిద్యుత్ కేంద్రం

సైబీరియాలో నిర్మాణం

కెకావా, సెప్టెంబరు 8: ప్రపంచంలోకల్లా బ్రహ్మాండమైన అణువిద్యుత్ కేంద్రాన్ని తాము సైబీరియాలో నిర్మిస్తున్నట్లు రష్యన్ శాస్త్రజ్ఞులు జెనీవాలో ప్రకటించారు.

నాణ్యతకు సాటిలేనిది
కార్ల్టన్స్ గోల్డ్ సీల్

10 గల ప్యాకెట్టు
30 నయాపైసలు
50 సిగరెట్లు రూ॥ 1-50
నేషనల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ప్రొడక్ట్

పంచబాణ కల్ప
సుందర మిశ్రమము. నిస్సత్తువ, దరములబలహీనత, దడ, బ్లడ్ ప్రజర్, వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని వ్యాధులనువారించును. రక్త వృద్ధిని, కండెకు బలమును యిచ్చును. మూత్ర దోషములను హరించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారుకొబడినది. 20 రోజుల మందు 40 పొట్లములు. రు. 15-0-0; వి. పి. 1-0-0.
"అన్ని ఆయుర్వేద ఇంజక్షన్లు ఔషధములు దొరకును. కేటలాగు ఉచితము."
ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2; ఫోన్: 818

- నేడే ప్రారంభోత్సవం -
శ్రీ వెంకటేశ్వర సిల్కు ప్యాలెస్
మెయిన్ బజారు: ఫోన్ నెం. 750
విజయవాడ-1.
మా వద్ద అన్ని రకములైన సిల్కు, వులెన్ కాటన్ వస్త్రములు లభించును.
ప్రొప్రయిటర్లు:- పుసులూరు వెంకటేశ్వరరావు
కుదరవల్లి సత్యన్నారాయణ చౌదరి.
'NVKR'

పాకిస్తాన్ సైనికులచే 24 మంది భారతీయుల వధ

సరిహద్దు సంఘటనలపై లోక్‌సభలో ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: గత జూన్ 30 వ తేదీతో అంతమైన 12 నెలలలోను తూర్పు, పశ్చిమ సరిహద్దులలో పాకిస్తాన్ సైనికులు, పోలీసులు, ఇతరులు మొత్తం 24 మంది భారతీయులను చంపారని లోక్‌సభలో శ్రీ రామకృష్ణన్ ప్రశ్నకు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ సమాధానం ఇచ్చారు.

ఈ 24 మందిలోనూ ఒక్కడుమాత్రం దొంగవ్యాపారి అని తెలిసిందనీ, ఇలాంటి విషయాలను ఉభయపక్షాల జిల్లా అధికారులు పరిశీలించాలని ఒప్పందం కుదిరిందనీ కూడా ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల హక్కులు

లోకసభలో బిల్లు పత్రిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఉద్యోగ నిబంధనలకు సంబంధించిన ఒక బిల్లును దేశీయాంగ మంత్రి పండిట్ పంత్ ఇవ్వాళ లోక్‌సభలో ప్రతిపాదించారు.

సెలవు పెన్షను, వైద్య సౌకర్యాలు సంబంధ విషయంలో న్యాయమూర్తులకు వుండే హక్కులు ఇందులో నిర్వచింపబడినాయి. న్యాయమూర్తి పని చేసినవారు ఇంకే పెన్షనూ పొందని హక్కుకలిగి పక్షంలో నాలుకు కనీసం రూ. 7,500-లు పెన్షనుపొందే హక్కు కలిగి వుంటారు.

రెవిన్యూ పౌర వ్యయశాఖ సహాయ మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి అంతర్జాతీయ ఆర్థిక సంస్థకు దాని అధికారులు ఉద్యోగులకూ ఒక హోదా విశేష హక్కులను ప్రతిపత్తి ఇచ్చే ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

లోక్‌సభ నేడు ఉక్కుడి పరిశ్రమలలో అక్రమ అక్రమణల తొలగింపు బిలు పై చర్చను కొనసాగించి తొలిపఠనం ముగించి కొన్ని నిబంధనలను ఆమోదించింది.

ప్రకటన

నూజివీడు—కృష్ణాజిల్లా.

ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి జ్వంతి బాధ్యతకై నిర్మించుటకు శ్రీ ఎమ్. కోటీశ్వరరావు గారిని 9-9-58 నుండి మా న్యూస్ కెండుగా నియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

మీకు అవసరమైన

లిస్టర్ 6 హా. ప. ఇంజనులు
ఇతర ఇంజనులు

జపాన్ మోటారు పంపు సెట్లు, మెసర్స్ బాల్‌టాప్ లిమిటెడ్ సప్లయి చేయబడినవి గాక, వర్కింగ్ టన్ - సింక్ పన్ మాక్లాక్లు, మరియు జంటించిన పంపు సెట్లు, హిందూస్థాన్ ఎలక్ట్రిక్ మోటార్లు, 2 హా. ప. నుండి 10 హా. ప. వరకు స్టార్టర్లు, స్విచ్‌లు, కేబిల్స్, టూల్ కిట్ మరియు పెడెస్టల్ గ్రైండరులు.

వివరములకు వ్రాయండి.

విక్రమ ఇంజనీరింగ్ కంపెనీ
(ఏజెన్సీస్)
గాంధీనగర్, మద్రాసు-30.

జేక
1/11, ఎల్లమ్మాల స్ట్రీటువీధి, మద్రాస్-1.

జేక
కెప్పాపురం పోస్టు, తిరుచిరాపల్లి.

కావలెను

T.T.C. పాండిత్ కిలింగ్ టీచరు, జూనియర్ తెలుగుపండితుడు హిందీ పండితుడు కావలెను. గడువు 15-9-58 క్రెస్పాండెంటు బూథరన్ మాధ్యమిక పాఠశాల, తిర్లుపాడు, నెల్లూరు జిల్లా. డి.ఇ.ఓ. నెల్లూరుకు దరఖాస్తులు పంపవలెను.

రాజమండ్రి మునిసిపాలిటీ

దుర్భా పత్రికమునకు ఖాయమైన మునిగార్ ఉద్యోగమునకు రాజమండ్రి మునిసిపాలిటీ కమిషనరు గారి చే 15-9-58 సాయంత్రము 4 గంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు 27-6-1949 లేదిగల పత్రికపంపిన జి. ఓ. నెం. 586 లో తెలుపబడిన యోగ్యతాంశములు గలిగి యుండవలెను. జీతం: రు. 16-½-25, మూలాల అలవెన్సు, అభ్యర్థి తన వయస్సు, కులము, పూర్వానుభవము దరఖాస్తులో తెలుపవలెను.

(సం) కె. రామకృష్ణయ్యచౌదరి,
స్పెషల్ గ్రేడ్ కమిషనర్.

పబ్లిక్ నోటీసు

ఇందు మూలముగా తెలియ చేయునది ఏమనగా ది 1-4-1958 లేదినుండి శ్రీయుతి పంబూరు సత్యనారాయణ గారిని మెస్సర్సు పంబూరు కాళి విశ్వనాథం అండ్ కంపెనీ, గుంటూరులో భాగస్తులుగా చేర్చుకొనుట మూలముగా ముగ్గురు భాగస్తులతో కూడిన పదరు ఫరము యిప్పుడు యీ క్రింది వలుగుపు, శ్రీయుతులు 1. పంబూరు కాళి విశ్వనాథం, 2. పంబూరు సత్యనారాయణ, 3. కొరంగి కోటిరత్నం, 4. గారపాటి పరిపూర్ణరావు, భాగస్తులతో 1-4-58 నుండి వ్యాపారం చేయుచున్నది. ఈ క్రొత్త ఫరం పేరటలోగా వుంటున్న కోటా హక్కులు ట్రాన్స్‌ఫర్ చేయవలసినదిగా న్యూఢిల్లీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ యింపోర్ట్సు అండ్ ఎక్స్‌పోర్ట్సు వారికి దరఖాస్తు చేయబడుచున్నది. ఆ విధమైన కోటా హక్కుల బదిలీకు ఎవరికైన ఏ విధమైన ఆక్షేపణలు వున్నయెడల అట్టి వారు తమ ఆక్షేపణలను వ్రాతపూర్వకముగా న్యూఢిల్లీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ యింపోర్ట్సు అండ్ ఎక్స్‌పోర్ట్సు వారికి యీ పబ్లిక్ నోటీసు ప్రకటితమైన నూడు వారములలోగా తెలియ పరచ గోరుతాము.

పంబూరు కాళి విశ్వనాథం
పార్టనర్
పంబూరు కాళి విశ్వనాథం అండ్ కంపెనీ, యోబూరు జజారు, గుంటూరు. 5-9-58.

పరీక్షాపద్ధతి సంస్కరణ

పదేండ్లలో క్రమేణా మార్పు తెచ్చే కార్యక్రమానికి ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: పరీక్షా పద్ధతిని క్రమేణా, సుమారు పదేండ్లలో మార్చివేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆమోదించిందని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి వెల్లడించారు.

పరీక్షాపద్ధతిలో తీసుకురావలసిన మార్పులను గురించి చర్చించేందుకు రాష్ట్రీయ సెకండరీ విద్యాసంఘాల కార్యదర్శుల సమావేశం ఇవ్వాళ, రేపూ ఇక్కడ జరుగుతున్నది. డాక్టర్ శ్రీ మాలి ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇట్లా అన్నారు: ప్రస్తుత పరీక్షా పద్ధతిని త్వరలో మార్చవలసిన అవసరం వుంది. అందుకు ఆదరణ పాత్రమైన కార్యక్రమం చేసుకోవాలి. ఏ కార్యక్రమమైనా సరే జయప్రదం కావాలంటే, విద్యామంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వాలూ, సెకండరీ విద్యా సంఘాలూ, ఉపాధ్యాయులమధ్య పరస్పర సహకార, సమన్వయాలు అవసరం. చిరకాలంగా వుంటున్న ప్రస్తుత పద్ధతిని మార్పు చేయగోరుతున్నాము కాబట్టి, అసలు విద్యావిధానంలో సేవ వాత్మక మైనమార్పు తేబోతున్నామనే నేది అర్థమేమంది గ్రహించటంలేదు. అందుచేత ఒక కొత్త పద్ధతిని తీసుకువచ్చేప్పుడు ముందు మనం మన విద్యావిధానం లక్ష్యాలను మళ్ళీ నిర్వహించుకోవాలి. ఆ తర్వాత అందుకు తగ్గటుగా మిగతా కార్యక్రమం రూపొందించుకోవాలి.

శ్రీ ప్రేమ్‌కృపాల్ తాము చదువుకునే కాలంనుంచి పరీక్షాపద్ధతిని విమర్శించటం, లోపాలు చూపించటం జరుగుతూనే వున్నదనీ. కాని దానిని సంస్కరించటానికి ఏమంటే కృషి జరగలేదనీ అన్నారు. చికాగో విశ్వవిద్యాలయ పరీక్షక మండలి అధిపతి డాక్టర్ బి. ఎస్. బ్లూమ్‌వచ్చి, ఒక కార్యప్రణాళిక సిద్ధంచేసినతర్వాతే, ఉపాధ్యాయుల తోడ్పాటులో ఆచరణలో పెట్టటానికి అవసరమైన సంస్కరణ పథకాన్ని తయారుచేసుకోవటానికి ఇప్పుడు పూనుకోవటమైనదన్నారు.

డాక్టర్ బూమ్ ఉపన్యసించిన పరీక్షా పద్ధతి సంస్కరణసమస్యకు క్రొత్తగవచ్చింది కాదన్నారు. ఈ పద్ధతిని మెరుగొనర్చుట మెట్లాగో సెకండరీ, విశ్వవిద్యాలయ విద్యామండలులు స్వయం చేసేవున్నవనీ, ఈ విషయం గురించి భోపాల్‌లో జరిగిన గోష్ఠి మరింత నిర్దిష్టమైన సూచనలు చేసిందనీ, క్రిందటి పారి జరిగిన సెకండరీ విద్యా సంఘాల సమావేశంలో స్థూలంగా ఒక కార్యక్రమం రూపొందించుబడిందనీ, అన్ని సంఘాల ప్రతినిధులూ ఆ కార్యక్రమాన్ని ఆమోదించారనీ డా॥ బ్లూమ్ అన్నారు.

విశ్వవిద్యాలయ గ్రాంటుల కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ ఈ సంస్కరణ సందర్భంలో మూడు ముఖ్యాంశాలను గమనించాలన్నారు. మొదటిది-సంస్కరణలను అమలులో పెట్టేటందుకు అంచెలవారీ కార్యక్రమం రూపొందించుకోవాలి. ఇందుకు పంచవర్ష ప్రణాళికలు పనుకోవాలి. రెండవది-విశ్వవిద్యాలయ స్థాయిలో పరుగుమూ, పామర్యమూ ఎంతో వృథా అవుతున్నాయి. ఆ పరిస్థితి నొకదానిని పరిష్కరించాలి. భారత దేశంలో కళాశాల విద్యార్థుల విద్యాభ్యాసానికి వినియోగించేది రోజుకు 4 గంటలకు మాత్రమేనని ఇతర దేశాలలో వారు 8 గంటలపై చిలుకు సేపు వినియోగిస్తున్నారనీ డా॥ బ్లూమ్ చెప్పగానిని వినుపోయాను. మన విశ్వవిద్యాలయాలు పనిచేసే రోజులు పాలుకు సగటున 150 మాత్రమే. ఇది విద్యార్థులలో పాటుర్యాన్ని తగ్గించి, పోరుబిరకం, మాంద్యం పెంచుతోంది. మూడవది-విద్యావిధానంలక్ష్యాలను సాధించేందుకు వలసినట్లుగా పఠనీయాంశాలను ఎక్కువ చేయటం, బోధనా పద్ధతులను మెరుగొనర్చటం, యోగ్యతలను నిర్ణయించేందుకు సరియైన పద్ధతులు కనుగొనటం, ఈ మూడు ముఖ్యాంశాలను క్రమంగా పరిష్కరించుకొన్నవాడు క్రమ ప్రకారమైనదిగా పరిక్షలలో తప్పటం వగైరా లేకుండా పోతాయి. విశ్వవిద్యాలయ గ్రాంటుల కమిషన్ కొన్ని లోపాలను తొలగించటానికి దర్శనలు తీసుకొంటోంది. అని శ్రీ దేశముఖ్ అన్నారు.

గోదావరిగట్లను బలం చెయ్యాలి

శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 8: ఈ యేడు వచ్చిన గోదావరి వరద ప్రమాదాన్ని చూచి అయినా మొదట అనుకున్నట్లు రు 8 కోట్లు వెచ్చించి గోదావరిగట్లను బలం చేయించవలసిందిగా ప్రభుత్వానికి శాసనసభ్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏడాదికి రు 1 కోటి చొప్పున మూడు సంవత్సరాలలో ఈ పని పూర్తి చేయించవచ్చు. కోరంగి ప్రాజెక్టుదగ్గర గట్టు పూర్తికానందువల్ల ప్రతిసంవత్సరమూ వరదలకు భూములు మునిగిపోతున్నవి. యానందగర ఒకలాక్కును కట్టించాలని ఇంతవరకూ చేసినసహాయానికి ప్రకటనలో ప్రభుత్వానికి శ్రీ తిరుపతిరావు కృతజ్ఞతి చెప్పి గోదావరి డెల్టాను నీర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

చేనేత పరిశ్రమ సమస్యలు

అధికారులతో చర్చ

హైదరాబాదు, సెప్టెంబరు 8:—వస్త్రాలు అమ్మకం కాకుండా నిలచిపోయినందుననూ, నూలుధర, రంగుల ధరలూ పెరిగినందుననూ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న చిక్కులను గురించి, ఇటీవల బొంబాయికి వెళ్లినప్పుడు వస్త్రాలశాఖ కమీషనరుతోనూ (టెక్స్‌టైల్), అఖిల భారత చేనేతమండలి అధ్యక్షునితోనూ ఆంధ్రప్రదేశ్ చేనేత గ్రాల డైరెక్టరు శ్రీ సి. జోసఫ్ రెడ్డి సమాలోచనలు జరిపారు.

ఆంధ్రలోని ప్రాథమిక చేనేత సహకార సంఘాలపక్షాన, కేంద్ర చేనేత సహకార సంఘాలపక్షాన దాదాపు రు. 1 కోటి చేనేతవస్త్రాలు అమ్మకం కాకుండా నిలచిపోయినవట.

ఈ చిక్కులను అధిగమించడానికి నిలువగా ధోవరులూ, చీరెల ఉత్పత్తిని పూర్తిగా చేనేత పరిశ్రమకు కేటాయించి, చేనేత వస్త్రాల అమ్మకం పెంచారు. 1 కి ఒకటిగా ముడతా ఇచ్చే పద్ధతిని డిసెంబరుదాకా కొనసాగించవలసిన అవసరాన్ని కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పవలసినదిగా రాష్ట్రప్రభుత్వానికి ప్రాథమిక చేనేత సహకార సంఘాలు విజ్ఞప్తి చేసినవి. చేనేత వస్త్రాలు అమ్మకం కాకుండా నిలచిపోవడం, నూలుధరలూ రంగుధరలూ పెరిగిన కారణంగా చేనేత పారిశ్రామికులకు వృత్తిపోతుందనీ, నిరుద్యోగం లెక్కువవుతున్నారని కూడా వివరించారు. ధరసమేత ధరలకు నూలూ, రంగులూ సరఫరా చేయించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

నిడదవోలులో సహాయ సంఘం ఏర్పాటు

నిడదవోలు, సెప్టెంబరు 8: వరదబాధితుల సహాయార్థం నిధి సేకరించే నిమిత్తం శ్రీ గాది వెంకటరత్నం అధ్యక్షులుగానూ, దాసరి శేషారావు కార్యదర్శిగానూ మరి కొందరు సభ్యులతో ఒక సంఘం యేర్పాటైంది.

నిడదవోలు అభివృద్ధి కేంద్రం ఉద్యోగి, కాలూరి ఉద్యోగి, కలిసి వరద బాధితులకు బియ్యం పరిపరి చేసేందుకు రు 191 విరాళాలు ప్రోగుచేశారు. పశు గ్రాసంకు 2 బండ్లు యెండుగడ్డి కూడా సేకరించారు.

ప్రభుత్వానికి పార్టీకి సంబంధాలు

కాంగ్రెసుతో చర్చకు సంబూర్ణిపాద్ సుముఖత

త్రివేంద్రం, సెప్టెంబరు 8: దేశంలోని రాష్ట్రాలు అన్నింటిలో ప్రభుత్వాలు, రాజకీయపక్షాలు అనుసరించవలసిన ప్రమాణాలుగూర్చి అఖిలభారత కాంగ్రెసు నాయకులతో చర్చించటానికి సిద్ధంగావున్నామని కాంగ్రెసు అధ్యక్షునికి చెప్పినట్లు కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూర్ణిపాద్ ఇవ్వాళ తెలియజేశారు.

శ్రీ ఢేబర్ నిన్న ముఖ్యమంత్రిని కలుసుకొని గంటసేపు చర్చించారు.

"కాంగ్రెసువారిలో నిజాయితీ వుంటే కేరళలో కమ్యూనిస్టుపార్టీకి చెప్పే ధర్మాపన్నాలను మిగిలిన 18 రాష్ట్రాలలోకూడా అమలుజరిగి గెలటట్లు చూడాలి. తాము, తమపార్టీయే శుద్ధమనీ, సత్యసంధులమనీ, కమ్యూనిస్టుపార్టీ రాక్షసులనీ దుష్టులనీ శ్రీ ఢేబర్ చెప్పినందువలన ప్రయోజనంలేదు. దీని వల్ల నేకాంగ్రెసుఅనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు వెల్లడికాగలవు. కాంగ్రెసుకు ఒకనీతి, కమ్యూనిస్టులకు మరొక నీతి పనికిరాదు. రాష్ట్రంలో ప్రతిపక్షానికి, ప్రభుత్వానికి సంబంధాలు అభివృద్ధికావాలని శ్రీ ఢేబర్ చెప్పిన దాంతో ఏకీభవిస్తాను. అయితే రాష్ట్రంలో శ్రీ ఢేబర్ అనుచరులు, మిత్రులు నిత్యమూ చేస్తున్న ప్రచారం ప్రభుత్వపక్షమను, ప్రతిపక్షములమధ్య నుంచి సంబంధానికి దారితీసేదిగా లేదు. వారి రాకలను ఏమైనా మానుకుంటేమంచి చెప్పలేను." అని సంబూర్ణిపాద్ అన్నారు.

ప్రభుత్వంవైపుగానీ, కమ్యూనిస్టు పార్టీవైపుగానీ సత్సంబంధాల ఏర్పాటుకు ప్రయత్నాలోపం ఏమీ వుండదని శ్రీ ఢేబర్‌కు హామీ ఇచ్చినట్లుకూడా కేరళ ముఖ్యమంత్రి తెలియజేశారు.

కేరళ ప్రభుత్వం కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులమధ్య పక్షపాతం చూపుతున్నట్లు, కమ్యూనిస్టుపార్టీ దైనందిన పరిపాలనా వ్యవహారాల్లో కలుగచేసుకుంటున్నట్లు తమకు అభిప్రాయం కలిగిందని శ్రీ ఢేబర్ చెప్పారనీ, అల్లాంటి అభిప్రాయం కలగటానికి ఆధారాలలవుంటే తెలుపవలసిందిగా కోరానని శ్రీ సంబూర్ణిపాద్ అన్నారు.

వాస్తవం తెలుసుకోకతోచినట్లు మాటాడటం, నిరుద్యోగులను దుష్ప్రచారం గావించి అప్పగించి చేయడం మంచిదనిగూడా వీరు భావిస్తున్నారు.

కొత్త పరిశీలనలను ప్రారంభించడానికి ఎందుకు పూనుకోరాదో వివరిస్తూ, వీరు తమ నివేదికలో ఇట్లా వ్రాశారు:—"భారతదేశం విదేశీ ఆర్థిక అంతా, ఇతర దేశాలదగ్గర చేసిన అప్పులకు గాను తిణఖా పడిపోయివుంది, రెండో పంచవర్ష ప్రణాళిక పూర్తికావడానికి తీసుకుంటున్న కొత్త అప్పులసంగతి అట్లావుంచె, ఈపని జరిగిపోయింది. రెండో పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాకముందు తీసుకున్న అప్పులను, ఇతర దేశాలలోను వ్యక్తిస్వామ్యులు భారతప్రభుత్వానికి ఇచ్చిన అప్పులను మాత్రమే లెక్కలోకి తీసుకుని, భారతదేశం ముడాలను ఆరాతీస్తే, అవి 180 కోట్లడాలర్లుగా వున్నట్లు తేలుతుంది. ఈ ముడాలలో అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చిన అప్పులుగానీ రూపాయలు ఇచ్చి తీర్చుకోవలసిన అప్పులుగానీ, చేర్చలేదు. వాటిని చేర్చకుండానే ఈ అప్పు ఇంతవుంది. ఇదికాక, భారతదేశంలో వ్యక్తిస్వామ్యులు చేసిన అప్పులు మరో 10 కోట్ల డాలర్లదాకా వున్నాయి. అందువల పెట్టుబడి పాలసులను గురించి, రక్షణ సామగ్రిని ఇచ్చివున్న దేశాలను తిరిగి పరిశీలన చెయ్యవలసిన అవసరంగూడా ఏర్పడుతోంది. దేశంలో ముందు కార్యక్రమాలను ఏమి చేసుకున్నా, వాటిని నిర్వహించేందుకు డబ్బు వుందో, లేదో, చూసుకోవలసి వుంటుంది. అంతేకాక, వాటిని నిర్వహించడానికి కావలసిన విదేశీద్రవ్యం లభ్యం అవుతుందో లేదోగూడా చూసుకోవాలి. ప్రజలకు శ్రేయస్సు సమకూర్చే కార్యాలని, అటువంటి కార్యాలను పట్టుకు వేళ్లాడ్డం మంచిదేమోగూడా ఆలోచించుకోవాలి. ముఖ్యం సమాజ నికాస కార్యక్రమాలనుగూర్చి పునర్విచారణ చేసుకోవడం మంచిది."

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 9: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 11 వ తేదీన పూణాలో జరగనున్న జిల్లా మర్కజ్, జాతీయసమైక్యత అధ్యక్షులు గానూ, దాసరి శేషారావు కార్యదర్శిగానూ మరి కొందరు సభ్యులతో ఒక సంఘం యేర్పాటైంది.

నిడదవోలు అభివృద్ధి కేంద్రం ఉద్యోగి, కాలూరి ఉద్యోగి, కలిసి వరద బాధితులకు బియ్యం పరిపరి చేసేందుకు రు 191 విరాళాలు ప్రోగుచేశారు. పశు గ్రాసంకు 2 బండ్లు యెండుగడ్డి కూడా సేకరించారు.

సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఈ నెల 18 న విజయవాడకు వెళ్ళి 15 వ ఇక్కడికి తిరిగివస్తారు.

కార్మికులకు మేలు చేయడంలో సాధ్యాసాధ్యాలు

పరిశ్రమలను వర్తకులకు వదలాలని ప్రపంచబ్యాంకు నిపుణుల సలహా

('ఆంధ్రపత్రిక' విశేషం)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: భారతదేశంలో ఇప్పటివరకు పరిశ్రమలలో పెట్టిన పెట్టుబడులను సరిగా చూచుకుంటూ, కొలాన్ని కొంతవరకు వెళ్ళదీయవలసిన సమయం ఆసన్నమైనదనీ, ఇంకా క్రొత్తపెట్టు బడులకు పూనుకుంటే, సర్వమూ అస్వవ్యస్తం అయిపోయే పెడదవున్నదని తేలుస్తూ, ప్రపంచబ్యాంకు పంపించిన పరిశీలకులు, ఒక నివేదిక తయారుచేసి భారతప్రభుత్వానికి సమర్పించిపోయారు.

ఇంతవరకు పెట్టిన పెట్టుబడులు సరిగా పనిచేయడానికి ఏ మి చెయ్యాలో సూచిస్తూ, జనశ్రేయస్సుకోసం చేసుకున్నపనులను కొంత తగ్గించడం మంచిదనీ, కార్మికులకు సామాజిక సౌకర్యాలను కల్పించడం గూడా ఆగిపోవాలనీ, కార్మికుల హక్కులను రక్షించడానికని పట్టుబట్టి పనిచేస్తే, పరిశ్రమల ఖర్చులు పెరిగి, ఎగుమతులు దెబ్బతిని, నిరుద్యోగం ప్రబలుతుందనీ, కుటీరపరిశ్రమలలో నిరుద్యోగ గుళికీ మనుమలుపరచడం తగదనీ వీరు పేర్కొన్నారు.

దేశంలో ఆదాయాలలో తారతమ్యాలను తగ్గించడానికి ప్రభుత్వం గట్టిగా పనిచెయ్యడం తగదనీ, ఈ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ తారతమ్యాలను తగ్గించడంకోసం జరిగే కృషివల్ల, దేశం ఆర్థికాభివృద్ధి కుంటుపడిపోతుందని హెచ్చరించారు.

పరిశ్రమల ప్రభుత్వం తీసుకోవడం పనికిరాదని, పరిశ్రమలకు, గనులను వ్యక్తిస్వామ్యకరంగానికి అప్పగించి చేయడం మంచిదనికూడా వీరు భావిస్తున్నారు.

క్రొత్త పరిశ్రమలను స్థాపించడానికి ఎందుకు పూనుకోరాదో వివరిస్తూ, వీరు తమ నివేదికలో ఇట్లా వ్రాశారు:—"భారతదేశం విదేశీ ఆర్థిక అంతా, ఇతర దేశాలదగ్గర చేసిన అప్పులకు గాను తిణఖా పడిపోయివుంది, రెండో పంచవర్ష ప్రణాళిక పూర్తికావడానికి తీసుకుంటున్న క్రొత్త అప్పులసంగతి అట్లావుంచె, ఈపని జరిగిపోయింది. రెండో పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాకముందు తీసుకున్న అప్పులను, ఇతర దేశాలలోను వ్యక్తిస్వామ్యులు భారతప్రభుత్వానికి ఇచ్చిన అప్పులను మాత్రమే లెక్కలోకి తీసుకుని, భారతదేశం ముడాలను ఆరాతీస్తే, అవి 180 కోట్లడాలర్లుగా వున్నట్లు తేలుతుంది. ఈ ముడాలలో అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చిన అప్పులుగానీ రూపాయలు ఇచ్చి తీర్చుకోవలసిన అప్పులుగానీ, చేర్చలేదు. వాటిని చేర్చకుండానే ఈ అప్పు ఇంతవుంది. ఇదికాక, భారతదేశంలో వ్యక్తిస్వామ్యులు చేసిన అప్పులు మరో 10 కోట్ల డాలర్లదాకా వున్నాయి. అందువల పెట్టుబడి పాలసులను గురించి, రక్షణ సామగ్రిని ఇచ్చివున్న దేశాలను తిరిగి పరిశీలన చెయ్యవలసిన అవసరంగూడా ఏర్పడుతోంది. దేశంలో ముందు కార్యక్రమాలను ఏమి చేసుకున్నా, వాటిని నిర్వహించేందుకు డబ్బు వుందో, లేదో, చూసుకోవలసి వుంటుంది. అంతేకాక, వాటిని నిర్వహించడానికి కావలసిన విదేశీద్రవ్యం లభ్యం అవుతుందో లేదోగూడా చూసుకోవాలి. ప్రజలకు శ్రేయస్సు సమకూర్చే కార్యాలని, అటువంటి కార్యాలను పట్టుకు వేళ్లాడ్డం మంచిదేమోగూడా ఆలోచించుకోవాలి. ముఖ్యం సమాజ నికాస కార్యక్రమాలనుగూర్చి పునర్విచారణ చేసుకోవడం మంచిది."

న్యాయమద్దల

గతనెల 27 వ తేదీన బోర్డు ఉన్నత పాఠశాల సారస్వత సంఘానికి ప్రారంభోత్సవం జరిగింది. అనంతపురం జిల్లా బోర్డు ప్రత్యేకోద్యోగి పర్సనల్ అసిస్టెంటు శ్రీ డి. వెంకటరత్నం అధ్యక్షతన సభకొనసాగింది. అంటరాని తనం నిర్మూలనాభావాలతను వక్తలు వివరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద మరొక సభ జరిగింది. శ్రీ యార్లగడ్డ అప్పలస్వామి ఉపన్యసించారు. శ్రీ సుంగం గనిరాజు సత్కారంచేశారు.

తిమ్మనాయనిపేట

సంజాతుల ప్రభుత్వ పశు అభివృద్ధి కేంద్ర అధ్యక్షులు 1 వ తేదీన గ్రామంలో పశు వైద్య గ్రంథాలయం ప్రారంభించారు. శ్రీ ఆచుమాటి వెంకటసుబ్బయ్య గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యార్లగడ్డ పూజారి సాంబమూర్తి, కరణం వెంకట్రామయ్య కార్యక్రమం చేశారు. ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ జి. రామకృష్ణయ్య గ్రంథాలయం ప్రారంభించేందుకు కృషి చేసి యా. 275/- ఖరీదుచేసి పుస్తకాలు విరాళంగా సేకరించిన "యువజన సంఘము"వారిని అభినందిస్తూ వారి కృషివలన గ్రామ పెద్దలతో యిదివరకున్న కలతలుపోయి ఐకమత్యం సిద్ధించే సూచనలు కనబడుతున్నవనీ, పెదలు యువకులను ప్రోత్సహించవలెనని, కోరారు. శ్రీ యస్. శివారెడ్డి గ్రామ యువకులు తమ కార్యక్రమం పట్ల చూపుతున్న భక్తిశ్రద్ధలకు తమ కృతజ్ఞతను తెలియజేశారు. యువజనసంఘ అధ్యక్షులు శ్రీ కోదండరామ బుబ్బయ్య గ్రంథాలయ స్థాపనకు కేంద్రం చేసిన సహాయానికి కృతజ్ఞత తెలియజేశారు.

న్యాయమద్దల

గతనెల 27 వ తేదీన బోర్డు ఉన్నత పాఠశాల సారస్వత సంఘానికి ప్రారంభోత్సవం జరిగింది. అనంతపురం జిల్లా బోర్డు ప్రత్యేకోద్యోగి పర్సనల్ అసిస్టెంటు శ్రీ డి. వెంకటరత్నం అధ్యక్షతన సభకొనసాగింది. అంటరానితనం నిర్మూలనాభావాలతను వక్తలు వివరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద మరొక సభ జరిగింది. శ్రీ యార్లగడ్డ అప్పలస్వామి ఉపన్యసించారు. శ్రీ సుంగం గనిరాజు సత్కారంచేశారు.

ఇందుపల్లి పాఠశాలకు సినీప్రముఖుల విరాళం

ఇందుపల్లి, సెప్టెంబరు 8: సినిమా తారలు శ్రీమతి పి. కన్నాంబ, దర్శకుడు శ్రీ కె. బాగభూషణం, నిర్మాత శ్రీ కె. వెంకటేశ్వరరావులకు బోర్డు ఉన్నత పాఠశాలలో ఈ నెల 2 వ సత్కారం జరిగింది. పాఠశాలకు గ్రామస్థులందరితోపాటు కొంతభూమిని విరాళంగా ప్రకటించారు. అదనంగా రు 1 వేయి రొక్కం, ఒక వీరువా, కొన్ని పుస్తకాలుకూడా విరాళంగా ప్రకటించారు.

రాష్ట్రవార్తలు

రాజమండ్రి

ఇన్నీసుపేటలో శ్రీ త్రిదండి రామానుజజీయర్ స్వామి జన్మదినోత్సవం గతనెల 31 వ తేదీన జరిగినది.

ఇ. శ్రీకృష్ణమూర్తిగారుపన్యసిస్తూ జీయంగారు, నైతికంగా పతనమైన సమాజమును మానసికముగా పడుతున్న పంకోభరమునుంచి రక్షించేందుకు, చేసిన కృషిని వివరించారు. శ్రీ శంకరాచార్యులు, మధ్వాచార్యులు, రామానుజాచార్యులు, వారి వారి కాలములో దిగ్విజయయాత్రలుజేసి, నాస్తికమతములు ఖండించి ప్రజలలో తిరిగి ఆస్తికతను, దైవచింతనను ఎలాకల్గించిరో, ఆ దేవిధంగా ఆ పవిత్రకార్యమును చేపట్టి, తిరిగి ప్రజలలో ధర్మజిజ్ఞాసను మేల్కొలుపుతున్నారని ప్రశంసించారు.

కాకినాడ

జిల్లా చేపలపెంపకపు సంఘసభ్యులు యిటీవల నూకలక్ష్మినిస్‌లో సమావేశమై చేపలపెంపకపు సంబంధమైన సమగ్రమైన పుస్తకాలను, చేపల ఆహారపాత్రలను, చేపల్లో వివిధ రకాలను తెలియజేసే పటాలను తెప్పించాలని తీర్మానించారు. ఈ విషయపరిశీలనను పెంపు చేసేందుకు ఎక్కువసభ్యులను చేర్పించాలని తీర్మానించారు.

మహబూబ్‌నగర్

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులు: శ్రీ యం. సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ యం. రాజారెడ్డి, కార్యదర్శి: శ్రీ యస్. రంగారెడ్డి కోశాధికారి: శ్రీ సుధాకర్ పాటిల్, గ్రూప్ రెప్రెసెంటేటివ్: శ్రీ కనకజీ.

* * *

గవర్నరు శ్రీ భీమసేనసచార్ ఈ నెల 8 వ తేదీన వచ్చారు. ఎ. సి. సి. సభ్యులు, బాలభటులు, గైడ్లు, విద్యార్థులు చేశారు. జిల్లా బాలభట కమిషనరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాగతమిచ్చారు. విద్యార్థులు వ్యాయామ ప్రదర్శనలు, వనపర్తి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు నృత్య, సంగీత ప్రదర్శనలు చేశారు.

కాజులూరు

శ్రీ విశ్వేశ్వరాలయంలో గత నెల 30 వ తేదీ 800 మంది హరిజనులు శ్రీ శతకోపం, శ్రీ భణిశాస్త్రి, శ్రీ జి. వి. వరసింగరావు, వాయు స్తోత్ర ప్రవేశం జరిపారు. తరువాత సభజరిగింది. అంటరానితనం నిర్మూలనాభావాలతను వక్తలు వివరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద మరొక సభ జరిగింది. శ్రీ యార్లగడ్డ అప్పలస్వామి ఉపన్యసించారు. శ్రీ సుంగం గనిరాజు సత్కారంచేశారు.

తిమ్మనాయనిపేట

సంజాతుల ప్రభుత్వ పశు అభివృద్ధి కేంద్ర అధ్యక్షులు 1 వ తేదీన గ్రామంలో పశు వైద్య గ్రంథాలయం ప్రారంభించారు. శ్రీ ఆచుమాటి వెంకటసుబ్బయ్య గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యార్లగడ్డ పూజారి సాంబమూర్తి, కరణం వెంకట్రామయ్య కార్యక్రమం చేశారు. ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ జి. రామకృష్ణయ్య గ్రంథాలయం ప్రారంభించేందుకు కృషి చేసి యా. 275/- ఖరీదుచేసి పుస్తకాలు విరాళంగా సేకరించిన "యువజన సంఘము"వారిని అభినందిస్తూ వారి కృషివలన గ్రామ పెద్దలతో యిదివరకున్న కలతలుపోయి ఐకమత్యం సిద్ధించే సూచనలు కనబడుతున్నవనీ, పెదలు యువకులను ప్రోత్సహించవలెనని, కోరారు. శ్రీ యస్. శివారెడ్డి గ్రామ యువకులు తమ కార్యక్రమం పట్ల చూపుతున్న భక్తిశ్రద్ధల

ఆహార పరిస్థితి అఖిలపక్ష సమావేశం

(1 వ పేజీ తరువాయి)

బాగా పండుతుందని అనుకోవచ్చు" అని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

సభవారు కావాలనుకొంటే, ఆహార పరిస్థితి చర్చించేందుకు లేదీ నిర్ణయిస్తానని సభాపతి శ్రీ అయ్యంగార్ హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి ప్రకటనపై, ఆందోళన తగ్గిందని, సెప్టెంబరు 11 న జరుగబోయే ఇష్టాగోష్ఠి సమావేశం ఫలప్రదం గావచ్చునని ఆశిస్తున్నానని శ్రీ అయ్యంగార్ అన్నారు.

ఉత్తరప్రదేశ్ లో పరిస్థితి విషమించకుండా ఉండేందుకు ఆ రాష్ట్రప్రభుత్వం ఏమేమి చేయాలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సర్దిచెప్పాలని కొందరు ప్రతిపక్షసభ్యులు అన్నారు.

కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నట్లే, ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటు చేయాలని, ఆ రాష్ట్రప్రభుత్వానికి తను బహిరంగంగానే సలహా ఇచ్చినట్లు శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రధానమంత్రి లక్నో వెళ్ళిరావాలని ఒకసభ్యుడు సూచించగా, "సంతోషంగా వెడతాను, కాని కొంత ఇబ్బంది ఉంది. కొద్దిరోజుల్లో నేను భూటాన్ వెళ్లాలి. అయినా ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారాను ఒక్కొక్కప్పుడు టెలిఫోన్ ద్వారా సంగతులు ఎప్పటికప్పుడు తెలుసుకొంటూనే ఉన్నాను. పరిస్థితి త్వరగా మెఱుగవుతుందనే నా ఆశ" అని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు.

"యుద్ధవిరమణ ఒప్పందం" లాగా ఆందోళన విరమించి దర్పులు సానుభూతులయ్యేందుకు తిగిన నాతావరణం ఏర్పడేటట్లు చేయాలని, సభ్యులకు సభాపతి విజ్ఞప్తి చేశారు. ప్రయోపవేశం చేస్తున్నవారు, తమ దీక్ష చాలించాలని కూడా ఆయన విన్నవించారు.

విరామ తీర్మానాలపై సభలో తర్జనభర్జన

లోక్ సభలో తతిమ్మా కార్యక్రమం అంతా వాయిదా వేసి, ఉత్తర ప్రదేశ్ ఆహార పరిస్థితిని గురించి ముందుగా చర్చించాలంటూ, ప్రతిపక్ష సభ్యులు అనేక తీర్మానాలు ప్రతిపాదించారు. లోక్ సభలో, ఉత్తర ప్రదేశ్ ఆహార పరిస్థితి ప్రస్తావనకు కాదనడం ప్రస్తుతి సమావేశంలో ఇది మూడవసారి. తీర్మానాల పూర్తి పాఠాన్ని, సభాపతి చదువకుండానే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక ఆరోపణలు ఈ తీర్మానాలలో ఉన్నాయి. ఈ ఆరోపణలు నిజం కావచ్చు లేదా అబద్ధాలు కావచ్చు" అన్నారు. అయితే ఏటిల్లో, ఉత్తర ప్రదేశ్ లో భారీగా పొగుచున్న ఆరోపణల గురించి. కేంద్ర ఆహారశాఖ మంత్రి ఎ. పి. జైన్, రాష్ట్ర ముఖ్యమంత్రి డా. సంపూర్ణానంద్, ఆహార సమస్య విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న బాధ్యతపై పరస్పరవిరుద్ధంగా చేసిన ప్రకటన గురించి ఉన్నట్లు తెలిసింది.

విరామ తీర్మానాలన్నింటినీ సభాపతి లోనికి వేశారు. శ్రీ సి. వేణ్ణూ, ప్రభుత్వం, ప్రతిపక్ష సభ్యులను కలుసుకొని, వారు ఏయే విషయాలను చర్చించదలిచారో, ఆ విషయాలపై వారిని సమాధాన పరచాలి అని సభాపతి సలహా ఇచ్చారు.

ఆహార పరిస్థితిపై ప్రతిపక్ష సభ్యులతో, కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ఇష్టాగోష్ఠి సమావేశాలు ప్రారంభించిందని, ఈ సమావేశాలు ఇక ముందు కూడా కొనసాగుతాయని, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఆహార మంత్రి శ్రీ జైన్ చెప్పారు. ఇట్లా ఇష్టాగోష్ఠి సమావేశాలు ఏర్పాటు చేయవలసిందని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా సలహా ఇచ్చామని ప్రధాన మంత్రి వెల్లడించారు.

ఈ సభలో సభ్యులు వెల్లడించే అభిప్రాయాలన్నా, రాష్ట్ర ముఖ్యమంత్రిగాని, ప్రభుత్వంగాని చేసే ప్రకటనలకే తగు విలువ ఇస్తామని సభాపతి విరామ తీర్మానాలపైతిన నిర్ణయం ప్రకటిస్తూ అనేసరికి, సభలో గొడవ బయలుదేరింది. చర్చ ధోరణి అమాంతం మారిపోయింది.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ చేసిన ప్రకటనను ఉదహరిస్తూ సభాపతి పైవిధంగా చెప్పారు. ఆ రాష్ట్రంలో ఎక్కడా కరవుపరిస్థితి లేదు"ని చెప్పడానికి కేంద్ర ఆహార మంత్రి అజిత్ ప్రసాద్ జైన్‌కూడా, డా॥ సంపూర్ణానంద్ ప్రకటనను ఉదహరించారు. "ఈ ప్రకటననుపరించి విరామతీర్మానాలను చర్చకు అనుమతించలేను" అని సభాపతి చెప్పారు.

శ్రీమతి రేణుచక్రవర్తి ఈ సందర్భంలో కేరళసంగతి ప్రస్తావించి "నిన్నగాక మొన్న కేరళ ముఖ్యమంత్రి ప్రకటనపై మీరు కొన్ని నిందలు వేశారు; ఎట్లా వేశారు?" అని సభాపతిని అడిగారు.

శ్రీ జైపాల్ సింగ్ : ప్రభుత్వాల ప్రకటనలను సవాలుచేసే హక్కు మాకు లేదా?

"ప్రభుత్వం ఏదైనా ఒక ప్రకటన చేసినప్పుడు, ఆ ప్రకటనను సభ్యులు ఖండించాలనుకొంటే, వారికి తప్పకుండా అవకాశమిస్తాను - కేవలం ప్రభుత్వప్రకటనలనే నమ్మడానికి లేదు. ప్రభుత్వంకన్నా, ఈ సభ గొప్పది." అని సభాపతి అన్నారు.

"అయితే రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారాలలో, రాష్ట్రప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు చెప్పే వాటిని విశ్వసించడం, ఈ సభకు సంప్రదాయంగా వస్తున్నది. కాని కొన్ని ఆపాధార పరిస్థితులలో, రాజ్యాంగం భగ్నమయిందని గాని, ఈ ప్రభుత్వం లోక్యం కల్పించుకోవాలని గాని ఆరోపణలు, అభ్యర్థనలు వచ్చినప్పుడు ఈ సభ ఎట్లా వ్యవహరించాలో ముందు ముందు చెబుతాను" అని కూడా సభాపతి చెప్పారు.

"మీ నిర్ణయాన్ని కొంచెం విశదపరచండి" అని శ్రీ గోరే అడుగగా, "విశదం చేయడానికేమీ లేదు. అంతా అయిపోయింది" అని సభాపతి జవాబు చెప్పారు.

రాష్ట్రప్రభుత్వానికి చికాకు కలించవద్దు

"కేంద్ర ప్రభుత్వం తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించలేక పోయిందంటే, అప్పుడు ఈ విషయాన్ని చర్చించడానికి అనుమతిస్తాను. నిన్నగాక మొన్న ఇటువంటి విషయాన్ని మనం చర్చించాము. ఉత్తర ప్రదేశ్‌లో పరిస్థితి తీవ్రంగా లేదని నేనడంలేదు. కాని క్లిష్టపరిస్థితిని ఎదుర్కోడానికి అయిపోతులా తంటాలు పడుతున్న, ఆ రాష్ట్రప్రభుత్వాన్ని అవసరంగా చికాకు పరచేపని యేదీ మనం చేయకూడదనే నా ఆదుర్దా." అని సభాపతి హెచ్చరించారు.

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో దేనికి ఎంత బాధ్యత ఉందో తెలుసుకోవడానికి జాబితా తయారు చేసి ఇవ్వాల్సిందిగా ఆరోగ్యం నీటిపారుదల, విద్య, ఆహారశాఖ మంత్రులను అడిగాను. ఇంకా ఆ జాబితాలు అందలేదు. అది అందగానే, కేంద్రప్రభుత్వ బాధ్యత గురించి, ఈ సభలో చర్చ ఏర్పాటుచేసి విషయం ఆలోచిస్తాను" అని అయ్యంగార్ తెలిపారు.

ప్రొ. హీరేన్‌ముఖర్జీ: ప్రధాన మంత్రి నిన్న ప్రతికా లేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటన అసంతృప్తికరంగా ఉందన్నారు.

రాష్ట్రాలు, విదేశాలనుండి ఆహార ధాన్యాలను యథేచ్ఛగా దిగుమతి చేసుకోవచ్చునంటూ కేంద్ర ఆహార మంత్రి శ్రీ జైన్ నిన్న ఈ సభలో ఇంచుమించు అర్థంలేని ఒక ప్రకటన చేశారు. పి. ఎల్. 480 నిబంధన ప్రకారం రూపాయలలో అమెరికానుండి ఆహారధాన్యాలు కొనుక్కోవడం అలవాటుపడి ఉండటం చేతి, విదేశీద్రవ్యపు ఇబ్బందు లేమిటో, ఆయనకు బహుశః తెలియకపోవచ్చు. అతిజరూరుగా పరిష్కారం కావలసిన సమస్యే అయినా, ఆహారపరిస్థితి విషయంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎక్కడా పొంతన కన్పించడంలేదు. ఇక్కడ ఈ ఆహారమంత్రి చెప్పిన విషయాలను అక్కడ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి తీవ్రంగా అధిక్షేపించారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జైన్ కల్పించుకొని "ఆహారంవిషయంలో కేంద్రానికి బాధ్యతలేదని నేనెన్నడూ అనలేదు. క్రితంరోజు సభాపతి, ఆహార పరిస్థితి విషయంలో బాధ్యతని పూర్తిగా కేంద్రప్రభుత్వానిదేనా అని అడిగా "కాదు" అని చెప్పాను. ఆరోజుకూ ఇవాళ్ళ, నేను చెప్పిన ఈ విషయాలు రాజ్యాంగంచట్టం ప్రకారం సరియైనవే" అన్నారు.

"వ్యవహారాయానికి సంబంధించినంతమటుకు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒప్పుకొన్నారు గనుక, ఈ విషయంలో (ఆహారం విషయంలో) ఆయన అభిప్రాయాలకు, నా అభిప్రాయాలకు పెద్దతేడా ఏమీలేదు." అని కూడా శ్రీ జైన్ అన్నారు.

"ఆహార పరిస్థితి ఆహారోత్పత్తిని బట్టి ఉంటుంది. ఆహారోత్పత్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఆహారం విషయంలో కేంద్రప్రభుత్వ బాధ్యత లేమిటో వివరిస్తూ ఒకజాబితా తయారుచేస్తున్నాను. త్వరలోనే ఈ జాబితాను సభాపతికి అందజేస్తాను. కాబట్టి నాకు, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రికి వివాదం వచ్చిందన్నది ప్రశ్నగారు. రాజ్యాంగం అర్థ నిర్వచనానికి సంబంధించిన విషయమిది. కేంద్రప్రభుత్వానికి ఎంతమటుకు బాధ్యత ఉంటుందో, అంతమటుకు, నే సభకు సంజాయిషీ చెప్పుకోవలసిందే" అని శ్రీ జైన్ వివరించారు.

సలహా సంఘంలో ఇష్టాగోష్ఠి

యు, పి. బెంగాల్ బీహార్ ఒరిస్సాల పరిస్థితిపై చర్చ

పార్లమెంటులోని బిగుసుకు ప్రతిపక్ష సభ్యులతో, అనధికారికంగా ఏర్పాటైన సలహాసంఘం ఇవాళ సమావేశమై ఉత్తరప్రదేశ్ లోని ఆహార పరిస్థితిగురించి ప్రధానంగా చర్చించింది.

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో కరవుపరిస్థితులనుకూడా వీరు సమీక్షించారు.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతన ఈ సమావేశం రెండు గంటలసేపు జరిగింది.

ఉత్తర ప్రదేశ్ కు తగినంతగా ఆహార ధాన్యాలను పరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసున్నదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జైన్ ఈ సమావేశంలో చెప్పారు. ఇంకో నెలలో గడ్డుకాలం గడిచిపోయి, అక్కడ పరిస్థితి మెరుగవుతుందని కూడా ఆయన అన్నారు.

ఆహారం పరఫరా విషయంలో, కేంద్రం బాధ్యత ఎంత, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఎంత అనే విషయం కూడా ఈ సమావేశంలో చర్చకువచ్చినట్లు తెలిసింది. ఇది చాలా పెద్ద విషయమని, తరువాతి చూచనకోసం వచ్చిన, శ్రీ నెహ్రూ చెప్పడంచేత ఆట్టే చర్చ జరగలేదు. ఇప్పుడు తక్షణం మన మెదుర్కొనవలసిన సమస్యను గురించే ఆలోచిద్దాం అని కూడా ప్రధాన మంత్రి సలహా ఇచ్చారట.

ఆహారంవంటి అతి ముఖ్యమైన సమస్యపైలోక్ సభలో ఆవేళలు పెంచుకొని నిండా పూర్తిగా సభ్యులు మాట్లాడటం కూడదని, అటువంటి ప్రసంగాలు లేకుండా చూడాలని, ఇవాళ విరామ తీర్మానాల సందర్భంలో సభ్యులు ప్రస్తావించిన విషయాలను, ఇష్టాగోష్ఠి సమావేశాలలో క్షుణ్ణంగా చర్చించి తేల్చుకొనడం మంచిదని ఈ సమావేశానికి అన్ని పార్టీల వారాల సభ్యులను ఆహ్వానించాలని, ఈ సలహాసంఘ సభ్యులు సూచించారు.

ఇవాళ, ఈసలహా సంఘంలో శ్రీయుతులు అశోక్ మెహతా (ప్ర. సో.) డా॥ అహమ్మద్ (కమ్యూ) ఎ. మహంతి (గ. పా.) జైపాల్ సింగ్ (జార్ఖండీ) డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ (స్వ) పాల్గొన్నారు.

దేశీయాంగ మంత్రి పండిత పంత్; శ్రీమన్నారాయణ (పానింగ్ కమిషన్ సభ్యుడు) కూడా హాజరైనారు.

మళ్ళీ శుక్రవారం నాడు ఈ సంఘ సమావేశం జరుగుతుంది.

రాజస్థాన్ ఆహారనీతి: ఇష్టాగోష్ఠి సమావేశం

జయపూర్, సెప్టెంబర్ 8: రాజస్థాన్ ముఖ్య మంత్రి శ్రీమోహన్‌లాల్ సుఖాదియా, రాష్ట్రంలో ప్రస్తుత ఆహార పరిస్థితి చర్చించడానికి, శాసన సభలోని ప్రతిపక్ష నాయకులతో సెప్టెంబర్ 11 తే ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటుచేశారు.

శాసన సభనుంచి సభ్యుల గెంటివేత

(1 వ పేజీ తరువాయి)

శ్రీ రాజ్ నారాయణ్ చేసిన ప్రసంగాన్ని ప్రముఖులదానిని ప్రతికా ప్రతినిధులకు సభాపతి తెలిపారు.

రాజ్ నారాయణ్ పై తాత్కాలిక బహిష్కరణ

ముగ్గురు నాయకులు శ్రీయుతులు త్రిలోక్ సింగ్ (ప్ర. సో.) దేవేంద్ర దత్తాదూబే ఝూంఝాంజేరాయ్ (కమ్యూ) తో సహా 12 మంది ప్రతిపక్ష సభ్యులను ఆరాసు చేసినట్లు సభాపతి తెలియజేయగానే, రాజ్యాంగం పాక్ స్వాతంత్ర్యాన్ని ఇస్తూండగా శిక్షాస్మృతి 151వ విభాగం ప్రకారం ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోక్ సింగ్‌ను, ఇతరులను ఎందుకు అరెస్టుచేశారని శ్రీ రాజ్ నారాయణ్ అడిగారు. ఆహార ధాన్యాలను నిల్వచేసేవారిపై ఈ చట్టం అనేక విభాగాలక్రింద చర్యలు తీసికోవచ్చునని, ఈ విషయంలో ప్రభుత్వం ఉదాసీనభావాన్ని ఎందుకు వహిస్తోందో వివరించమనికూడా ఆయన కోరారు.

శ్రీ నారాయణ్ కోరిన మొదటి విషయాన్ని గురించి చెప్పదలిచే చెప్పవలసిందని ముఖ్యమంత్రిని సభాపతి శ్రీ ఛేర్ కోరారు.

ఈ విషయంలో కూడా ప్రభుత్వం చెప్పదలచింది ఏమీ లేదనీ, తమకు సమంజసమని తోచినదర్యను స్థానికాధికారులు తీసికొన్నారనీ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ అన్నారు.

అనంతరం శ్రీ నారాయణ్ ఇలా అన్నారు. "ఆహారసమస్య విషయంలో ఈ ప్రభుత్వం మూర్ఖపు పట్టుదలతో వ్యవహరిస్తోంది. ఇందుకు నిరసనగా శాసనసభనుండి నిష్క్రమించాలని మేం నిర్ణయించాం. కాని ప్రజల హక్కులను ప్రభుత్వం అణగత్రొక్కివేస్తాందని స్పష్టం చేస్తున్నాను. ప్రభుత్వంపై నేను ఈవిధంగా ఆరోపణ చేయదలచాను ...."

అంత సభాపతి కలుగచేసికొని శాసన సభను ప్రచార వేదికగా మార్చరాదనీ, హద్దుమీరకూడదనీ కోరారు.

కాని శ్రీ నారాయణ్ తమ ప్రసంగాన్ని కొనసాగించారు. సభాపతి మళ్ళీ హెచ్చరించారు. దీనికి లక్ష్యం చేయనందున సభనుండి వెళ్లిపోవలసిందిగా కోరారు.

ఈ సమయంలో శ్రీ రాజ్ నారాయణ్‌ను 15 రోజులపాటు శాసనసభనుండి బహిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ప్రజలను మాడుస్తున్నందుకు, ప్రతికతులను అనవసరంగా అరెస్టు చేసున్నందుకు, ధాన్యాలను నిల్వచేసేవారిపై తగు చర్యలు తీసుకోనందుకు శ్రీ సంపూర్ణానంద్ ను వెలరోజులపాటు శాసనసభనుండి బహిష్కరించాలని శ్రీ రాజ్ నారాయణ్ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ముఖ్యమంత్రి తీర్మానాన్ని శాసన సభ ఆమోదించింది. ఈ విషయంలో ఓటింగ్ తీసుకోవాలని శ్రీ నారాయణ్ కోరారు. ఇలాంటి తీర్మానాలపై ఓటింగ్ తీసికోరాదని సభాపతి తీర్పు చెప్పారు. సభలో క్రమశిక్షణ లేదనుచు, పది నిమిషాలపాటు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సభాపతి తెలిపారు.

శ్రీ నారాయణ్‌ను బయటకు తీసుకువెళ్లవలసిందని మార్షల్‌ను సభాపతి ఆజ్ఞించారు. అంత పార్టీ సభ్యులు అడ్డుకావడం, పోలీసులను తీసుకురావడం జరిగింది.

దీనికిముందు ప్రతిపక్ష నాయకులఅరెస్టు పై ప్రతిపాదించిన తొమ్మిది విరామ తీర్మానాలను సభాపతి లోనికి వేశారు. ఇప్పుడు తక్షణం మన మెదుర్కొనవలసిన సమస్యను గురించే ఆలోచిద్దాం అని కూడా ప్రధాన మంత్రి సలహా ఇచ్చారట.

ఆహారంవంటి అతి ముఖ్యమైన సమస్యపైలోక్ సభలో ఆవేళలు పెంచుకొని నిండా పూర్తిగా సభ్యులు మాట్లాడటం కూడదని, అటువంటి ప్రసంగాలు లేకుండా చూడాలని, ఇవాళ విరామ తీర్మానాల సందర్భంలో సభ్యులు ప్రస్తావించిన విషయాలను, ఇష్టాగోష్ఠి సమావేశాలలో క్షుణ్ణంగా చర్చించి తేల్చుకొనడం మంచిదని ఈ సమావేశానికి అన్ని పార్టీల వారాల సభ్యులను ఆహ్వానించాలని, ఈ సలహాసంఘ సభ్యులు సూచించారు.

ఇవాళ, ఈసలహా సంఘంలో శ్రీయుతులు అశోక్ మెహతా (ప్ర. సో.) డా॥ అహమ్మద్ (కమ్యూ) ఎ. మహంతి (గ. పా.) జైపాల్ సింగ్ (జార్ఖండీ) డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ (స్వ) పాల్గొన్నారు.

దేశీయాంగ మంత్రి పండిత పంత్; శ్రీమన్నారాయణ (పానింగ్ కమిషన్ సభ్యుడు) కూడా హాజరైనారు.

మళ్ళీ శుక్రవారం నాడు ఈ సంఘ సమావేశం జరుగుతుంది.

తీర్మానాలను సభాపతి లోనికి వేశారు

విక్రాంతి అనంతరం విధానసభ సమావేశం జరిగినప్పుడు 12 మంది సోషలిస్టు సభ్యులు ఉన్నారు. తమ నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ ను సభాధికారి ఆవరణలోని గేటువద్దకు పోయిం పోలీసులు లాగుకొని వెళ్లారనీ, కొంతమంది సభ్యుల వస్త్రాలనుచించడం, సభ్యులను తోయడం, తన్నడం జరిగిందనీ సోషలిస్టు సభ్యులు సభాపతికి ఫిర్యాదు చేశారు.

పోలీసులను తీసుకురావలసిన అవసరాన్ని వివరిస్తూ, సభ్యులను బయటకు తీసుకువెళ్లడంలో పోలీసులు మితిమీరినట్లు వ్యవహరిస్తే, లిఖితపూర్వకంగా తమకు ఫిర్యాదులు అందజేయవలసిందని సభాపతి కోరారు.

అంత సోషలిస్టు సభ్యులు సభనుండి బయటికి వెళ్ళిపోయారు. తిరిగి సభ ప్రారంభమయ్యేసరికి ప్రతిపక్ష పార్టీల స్థానాలన్నీ ఖాళీగా ఉన్నాయి. ఒక్క స్వతంత్రసభ్యుడు మాత్రం ప్రతిపక్ష స్థానంలో ఉన్నాడు.

మొత్తం 555 మంది అరెస్టు

ప్రభుత్వ ఆహారధాన్యానికి నిరసనగా ప్రతిపక్షాలు ప్రారంభించిన సత్యాగ్రహంలో ఇంతవరకూ 555 మందిని అరెస్టుచేశారు. వీరిలో 242 మంది కమ్యూనిస్టు పార్టీకి, 164 మంది ప్రజా సోషలిస్టు పార్టీకి, 65 మంది సోషలిస్టు పార్టీకి, 88 మంది జనసంఘానికి చెందిన వారున్నారు.

జనసంఘం సూచనపై నేడు హల్దూర్ నగరంలో పూర్తిగా హర్తాళ్ జరిగింది.

ప్రజాసోషలిస్టుపార్టి నాయకుల నందరినీ అరెస్టుచేయడాన్ని ఈ పార్టీ అధ్యక్షుడు శ్రీ గంగాచరణ్ సిన్హా ఖండించారు.

ఊపిరి ఉన్నంతవరకు రాజ్యాంగాన్ని రక్షించాలి

ప్రజానీకానికి కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

కొట్టాయం సెప్టెంబరు 8: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఇవ్వాళ్ద్వేషము, హింసను త్యజించి సత్యము అహింసా మార్గములను అనుసరించాలని ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు. సత్యముఅహింసలే మనజాతికి చుక్కానియని ఆయన అన్నారు.

"మనం ఒక రాజ్యాంగాన్ని ఏర్పరచుకున్నాం. కిరీరంలో ఊపిరి వున్నంతవరకు అది కిరీరతోసహా దేశం అంతటా రక్షించబడాలి. ప్రత్యేకించి అమలు జరుగవలసి వుంది. రాజ్యాంగ భిక్షణను గాని, ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘనను గాని సహించను అని ప్రతి పౌరుడు ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

శ్రీ ఢేబర్ ఇవ్వాళ్ సాయంత్రం పురపాలక సంఘ మైదానంపై బహిరంగసభలో మాట్లాడారు. మధ్యాహ్నం రాగానే పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. వి. జార్జి, పురపాలక సంఘం సభ్యులు కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతం చెప్పారు.

మధ్యాహ్నం కాంగ్రెసు అధ్యక్షుడు జిల్లా పరిస్థితులను కాంగ్రెసు వారితో చర్చించారు. కొట్టయం జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఢేబర్ కు ఒక విజ్ఞప్తిని సమర్పించారు బహిరంగసభకు పూర్వం వేలకొలది కాంగ్రెసు వలంటీర్లతో పెద్ద ఊరేగింపు జరిగింది. హిందీ ప్రకాశన్ సహకారి సంఘానికి కూడా శ్రీ ఢేబర్ ప్రారంభోత్సవం జరిపారు.

"ప్రపంచం ఈనాడు వివాదమయంగా వుంది. మనం కాలానికి ఎదురు ఈదుతున్నాం. కొత్తిక్కులు రాకముందే భారతదేశం ఆదర్శంగా స్వయం సమృద్ధం కావటం అవసరం. ఒకవైపు అభివృద్ధికి కృషిజరుగుతోంది. మరొకవైపు విచ్ఛిన్న శక్తులు పని చేస్తూనే వున్నాయి. ఒక్కక్షణాన్నిగాని, ఒక్క పైసానుగాని వృథా చేయటానికి వీలులేనంతగా దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం, అజ్ఞానం వున్నాయి. ఏ పార్టీ అధికారంలో వున్నా అది కమ్యూనిస్టుగానివ్వండి, కాంగ్రెసు కానివ్వండి లక్ష్యం ఒక్కటే. అది దారిద్ర్యం, అజ్ఞానం నిర్మూలనం. దురదృష్టవశాత్ తాము చేసే పనులకు ఫలితం ఏమిటో తెలుసుకొలేని శక్తులు కొన్ని దేశంలో వున్నాయి. వారి చర్యలవలన అభివృద్ధి కుంటుపడుతోంది. వీరున్నారే జాతి అనే పటుంబంలో చిచ్చుపెడుతున్నారు.

కేరళలో కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సంపదను సంపూర్ణంగా అభివృద్ధికి వినియోగించలేకపోయారు. 1957 లో అధికారంలోకిరాగానే విప్లవం వచ్చేసిందని అన్నారు. విప్లవం అంటే అన్నా తిమ్మిళ్ళమధ్య, ప్రజలలో పరానికి పరానికిమధ్య తిగాదాలు పెట్టటం అయితే అయివుండవచ్చును. కమ్యూనిస్టు సిద్ధాంతానికి మూలం ద్వేషం, స్పర్థ, నియంతృత్వం అవటమే దినికంతకూ కారణం భారతి రాజ్యాంగంలో వీనికి తావు లేదు. ప్రజాస్వామ్యం, సమానత్వం, సహకారం మీద ఆధారపడింది మన రాజ్యాంగం." అని శ్రీ ఢేబర్ చెప్పారు.

కేరళలో జరుగుతున్నది కేవలం ప్రారంభ మేనని ప్రజలు అప్రమత్తులై వుండాలని కాంగ్రెసు అధ్యక్షుడు హెచ్చరిక చేశారు.

ప్రజలు జాగ్రత్తగావుండి ఎవరి పనిని వారు నిర్వర్తిస్తూవుంటే ఇవి ఇంతేతో ఆగి తిరుగుముఖంపట్టే అవకాశం వుందనీ, రెండువందల సంవత్సరాలు దాస్యం అనుభవించామనీ, మరల పేరు ఏదైనా దాస్యంలో పోదలచుకోలేదనీ కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

ప్రాంతీయ సముద్రం పొడిగింపు

ఐస్‌లాండ్ నిర్ణయం మారదని వాదాని ప్రకటన

రెక్యావిక్ (ఐస్‌లాండ్) సెప్టెం 8: "ప్రాంతీయ సముద్ర పరిమితిని 12 మైళ్ళకు పొడిగించడానికి మేము నిశ్చయించాము. మా యీ నిర్ణయానికి తిరుగులే"దని ఐస్‌లాండ్ ప్రధాని శ్రీ హెర్మన్ జోనాసన్ నేడు ప్రకటించారు. ఐస్‌లాండ్ ప్రాంతీయ సముద్రంలో చేపల వేటగురించి ఏర్పడిన వివాదం విషయంలో ఆయన పై విధంగా ప్రకటించారు.

"ఐస్‌లాండ్ నిర్ణయాన్ని దమ్ముచేయడానికి ఇంగ్లండు బలం ప్రయోగించారు. అయినప్పటికి నూతనపరిమితిలోబడిన ప్రాంతీయ సముద్రం రక్షించుకొనడానికి ఐస్‌లాండ్ ప్రజలు ఆయుధాలు చేపట్టలేదని శ్రీ జోనాసన్ చెప్పారు.

నూతన పరిమితిలోబడిన ప్రాంతీయ సముద్రంలో చేపలుపట్టే పడవలను బ్రిటిష్ యుద్ధనౌకలు రక్షిస్తూ ఉండడం గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు: ఐస్‌లాండ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ దర్యలు వాస్తవానికి విరుద్ధమైనవి. ఇవి తప్పక విఫలం కాగలవు."

శ్రీ జోనాసన్ ఇంకా ఇలా చెప్పారు: "చేపలు లభించే మా సముద్ర ప్రాంతాన్ని మేము రక్షించుకొనకుండా నిరోధించడం మామనుగడకే అడుతిగడం ప్రాంతీయ సముద్రంలో చేపలు పుష్కలంగా లభిస్తున్నవి. కనుకనే ఈ దేశంలో మేము జీవించగలుగుతున్నాము. ఇతర దేశాలవారు చేపలు మింగకుండా చేస్తూ ఉండడం చేతనే మా తీరప్రాంతంలో కూడా చేపలు తగ్గిపోతున్నవని మా శాస్త్రజ్ఞులు నిర్ణయించారు.

"ఈ పరిస్థితిలో ఐస్‌లాండ్‌కు రెండేమార్గాలు ఉన్నవి. ప్రాంతీయ సముద్ర పరిమితిని పొడిగించాలి. లేదా మా ఆర్థిక స్వాతంత్ర్యం కోల్పోవడానికి అయినా సిద్ధపడాలి."

లెబనాన్‌లో అమెరికన్ సేనలు

కోస్తాప్రాంతంలో విడిగా మకాం: నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: లెబనాన్ లో అమెరికాసేనలు, ఒకరితో సంబంధం పెట్టుకోకుండా సముద్రతీర ప్రాంతంలో విడిగా ఉంటున్నాయని సమితి పర్యవేక్షకదళం కార్యకలాపాలలో, ఇవి లోక్యం కలిగించుకోడం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ రాజ్యసభలో చెప్పారు.

విదేశాంగవ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతిలక్ష్మీమీనన్, ఇంతకుముందు శ్రీ పి. సి. భాకోతీజేవ్ ప్రశ్నకు సమాధానమిస్తూ, లెబనాన్‌లో సమితి పర్యవేక్షక దళాన్ని పెంచాలని గాని, ఆ దళం బాధ్యతలను విస్తృతం చేయాలనిగాని, యే ప్రతిపాదనలు పరిశీలనలో లేవని తెలియపర్చారు.

సేనలు త్వరగా పోవాలి: ఇరాక్ స్పష్టీకరణ

కైరో, సెప్టెంబర్ 8: జోర్డాన్, లెబనాన్‌లనుంచి అంగ్లో - అమెరికన్ సేనలు త్వరగా వైదొలగితేనేగాని, ఆ ప్రాంతంలో శాంతి సుస్థిరత ఏర్పడదని, ఇరాక్ ప్రధానమంత్రి బ్రిగేడియర్ కాశిం, హామర్షెల్డ్ కు చెప్పారట. అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ కూడా ఇట్లాగే చెప్పారు. ఇరుగు పొరుగు ఒప్పుకొనిదే, తమదేశంలోనికి సమితి బలగం వచ్చేందుకు సమ్మతించం అని జోర్డాన్ కూడా శ్రీ హామర్షెల్డ్ కు చెప్పింది.

జోర్డాన్ సమస్య, ఆ దేశం ప్రజలు రాజు లేల్చుకోవలసిన సమస్యేగాని బయటివారి జోక్యం అనవసరమని, నాసర్ కాశిం హామర్షెల్డ్ కు స్పష్టంగా చెప్పారట. జోర్డాన్ రాజు హుస్సేన్ చిత్తశుద్ధితో ప్రయత్నాలు మొదలుపెట్టే, మొదటి దర్యగా, ఇప్పటి రిఫాయ్ మంత్రివర్గంసాగే ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లయితే, రాజీపడిర్పేందుకు తాము కూడా సహాయపడతామని, ఈ ఉభయులూ హామీ ఇచ్చినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షెల్డ్ బాగ్దాద్ నుంచి విమానంలో ఇవాళ జోర్డాన్ రాజధాని అమ్మాన్‌కు వచ్చారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పే ప్రయత్నంలో, ఈయన అమ్మాన్ రావడం ఇది రెండవసారి.

లోక్‌సభలో శ్రీ క్వెనామూర్తి

ప్రాయోపవేశంవల్ల నిరసించిన ఫలితం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: లోక్ సభలోని స్వతంత్రసభ్యుడు శ్రీ శిబన్‌లాల్ సక్సేనా ఇవాళ సభనుంచి వెళ్ళిపోబ

గంటల పంచాంగం

విలంబనామ సం॥ నిజశ్రావణ బ॥ ద్వాదశి 1958 సం॥ సెప్టెంబరు 10 బుధవారం బు॥ ద్వాదశి రా 2-10 పుష్యమి 28-20 వర్జ్యం 7-57 ల 9-29 కు.
బు॥ త్రయోదశి సెప్టెంబరు 11 గురువారం సు॥ త్రయోదశి 28-45 ఆశ్లే 21-44 వర్జ్యం 11-16 ల 12-46 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెఱుఁగని యొకరింద
నడవర యుత్రేయము తన మనంబున కగు బా
కొగంటక పని సేయుమనిన్
కడాయలము పరమదర్శకథములు వెల్లన్
(మహాభారతము)

విలంబనామ సం॥ నిజశ్రావణ బ॥ ద్వాదశి

బుధవారం

ప్రచారంద్వారా అధికపంటలు

వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి పదివేల గ్రామాల్లో విశేషంగా ప్రచారం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. ఈ కార్యక్రమానికి మొత్తం తొమ్మిది లక్షల రూపాయిల ఖర్చును మంజూరు చేశారు. ప్రచారం చేయడానికి రాష్ట్రస్థాయిలోను, జిల్లాస్థాయిలోను, మండల స్థాయిలోనూ ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. సాగు సౌకర్యాలు బాగావున్న తుంగభద్ర దిగువకాల్వ ప్రాంతంలో కృషిని కేంద్రీకరించడానికి కూడా అధికారులు నిర్ణయించారు.

నీటివసర్లు ఏర్పడినప్పటికిన్నీ, రైతులు వ్యవసాయం చేయకపోవడంపై కేంద్రప్రభుత్వం విచారణ జరిపిస్తున్నది. పల్లపు ప్రాంతాలకు అవసరమైన నీటి పారుదల సౌకర్యాలు ఏర్పడినా, వ్యవసాయదారులు ఆ సౌకర్యాలను వినియోగించుకోవడం లేదు. "మా రైతులలో ప్రచారం చేయాలంటే అవసరమా? యూరోపు దేశాలు కొని రూపాయిలను ప్రచారంపై వినియోగించినట్లు ప్రచారం చేయడానికి అమెరికా ప్రపంచం ముఖ్యం. అమెరికా మరొకమూలకు పంపడానికి ఆలస్యం అయితే ఆందోళన జరిగింది. సేనలను పంపడం ప్రయోజనం ఏర్పడి నిర్మాణంవల్ల తరచు మార్పులు జరిగి తప్పదు. రైతులు జలాశయాలను వినియోగించుకొనక పోవడానికి కారణం ఏమి? సాగునీటి సౌకర్యాలు ఏర్పడినా, వ్యవసాయదారులు ఆ సౌకర్యాలను వినియోగించుకొనక పోవడం "మా రైతులకు ఇంత తీవ్ర రూపం ఎలా వచ్చిందో అర్థం కాదు. రైతులు జలాశయాలను వినియోగించుకొనక పోవడానికి కారణం ఏమి? సాగునీటి సౌకర్యాలు బాగావున్న తుంగభద్ర దిగువకాల్వ ప్రాంతంలో కృషిని కేంద్రీకరించడానికి కూడా అధికారులు నిర్ణయించారు.

నీటివసర్లు ఏర్పడినప్పటికిన్నీ, రైతులు వ్యవసాయం చేయకపోవడంపై కేంద్రప్రభుత్వం విచారణ జరిపిస్తున్నది. పల్లపు ప్రాంతాలకు అవసరమైన నీటి పారుదల సౌకర్యాలు ఏర్పడినా, వ్యవసాయదారులు ఆ సౌకర్యాలను వినియోగించుకోవడం లేదు.

ఐసెన్‌హోవర్‌కు కృశ్చేవ్ హెచ్చరిక

యుద్ధనౌకలను ఉపసంహరించ నంతవరకు శాంతి ఉండదు

చైనాపై దాడిని తనపై దాడిగా రష్యా పరిగణిస్తుందని స్పష్టీకరణ

మాస్కో, సెప్టెంబరు 8: అమెరికా యుద్ధ నౌకలను ఉపసంహరించనంతకాలమూ దూరప్రాచ్యంలో శాంతి నెలకొనదని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు పంపిన లేఖలో సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ హెచ్చరించారని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' నేటి రాత్రి ప్రకటించినది.

శ్రీ కృశ్చేవ్ తన లేఖను నిన్న పంపారని టాస్ సూచించినది.

శ్రీ కృశ్చేవ్ ఇలా తెలియపరచారు: "తైవాన్ (ఫార్మోజా) జలసంధి నుంచి అమెరికా నౌకాబలాన్ని, చైనా ద్వీపం తైవాన్ నుంచి అమెరికా దళాలన్ని నిశ్శేషంగా ఉపసంహరించనంతవరకు దూరప్రాచ్యంలో శాంతి స్థిరంగా నెలకొంటుందని ఆశించడానికి కూడా వీలు లేదు.

చైనాపై దాడి జరిగితే తనపై దాడి జరిగినట్లే సోవియెట్ యూనియన్ పరిగణిస్తుందని శ్రీ కృశ్చేవ్ ప్రకటించారు. ఫార్మోజా సమస్యను విశ్వరాజ్యసమితి పరిశీలించాలని ఆయన సూచించారు.

"దూరప్రాచ్యంలో అమెరికా జరిపిన దుర్యోధనం శాంతియుతంగా ఇతరులను కవ్వించడానికి ఉద్దేశించినవే"నని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

మాస్కోలోని అమెరికన్ ఛార్జీడ్ అఫేర్స్ శ్రీ ఆర్. జేపీస్ ద్వారా ఈ లేఖను పంపడం జరిగినది.

సేనల ఉపయోగంపై ఆంక్ష

శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇలా తెలియపరిచారు: "ఇతరులను బెదరించి లొంగదీసుకొనే నిమిత్తం ఏ దేశంకాని ప్రపంచంలో ఒక మూలనుంచి మరొక మూలకు యుద్ధనౌకలను, యుద్ధ విమానాలను పంపరాదని నిషేధించడం అవసరం.

"సాయుధబలాలను, ఆయుధాలను పరిశీలించడానికి వీలు కల్పించాలి. ఈ విషయమై విశ్వరాజ్యసమితి నిర్ణయాలు జరపడం అవసరం.

"దూరప్రాచ్యంలో అమెరికా సేనల ఉనికిని విశ్వరాజ్యసమితి పరిశీలించవలసి ఉన్నది.

"చైనా మాకు పొరుగుదేశం. మిత్రదేశం. చైనా పీపుల్స్ రిపబ్లిక్‌పై దాడి సోవియెట్ యూనియన్‌పై దాడి.

"మా దేశం తన విధ్యుక్తధర్మ నిర్వహణార్థం చైనా పీపుల్స్ రిపబ్లిక్‌తో కలిసి, ఉభయదేశాల భద్రత, దూరప్రాచ్యంలో శాంతి, ప్రపంచశాంతి రక్షించడానికి తన యావచ్ఛక్తితో కృషి చేసుంది.

"అమెరికాబలం ప్రయోగించి ప్రాచీన కాలంనుంచి చైనాకు చెందిన తైవాన్ (ఫార్మోజా), పెంగూ (పెస్కాడారెస్) ద్వీపాలను వరపరచుకొని ఈనాటికీ ఆక్రమించుకొనిఉన్నది. చైనా ప్రజలకు ద్రోహం చేసిన చియాంగ్ కైషేక్‌కు సహాయం చేసే పాకుతో ఈ చర్యలను జరిపినది. చైనా తీరప్రాంతంలోని ద్వీపాలపై కూడా దురాక్రమణ జరపడానికి ప్రయత్నిస్తున్నది. ఫార్మోజా జలసంధి ప్రాంతంలో మహా ప్రమాదకరమైన పరిస్థితి నెలకొనడానికి అమెరికా జరుపుతున్న ఈ దుర్యలే కారణం.

"ప్రపంచ మంతటిని అదుపులో పెట్టే పోలీసు అధికారం తనకు ఉన్నట్లుగా అమెరికా ఆ ప్రాంతంలో వ్యవహరిస్తున్నది.

"ఫార్మోజా విషయ బాధ్యతను చియాంగ్ కైషేక్ అనుచరులు తిష్ఠవేసుకొని ఉన్న తీర ప్రాంతపు ద్వీపాలను విముక్తం చేయడానికి చైనా జరుపుతున్న న్యాయవిహిత మైన దుర్యలను ప్రతిఘటించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది.

"అమెరికా ప్రపంచంలో ఒక మూలనుంచి మరొక మూలకు తన సేనలను పంపడానికి అలవాటు పడినది. ఆధునికమైన ఆయుధాలు కలిగిన దేశాలకు సంబంధించినంతవరకు ఈ విధంగా సేనలను పంపడంద్వారా సాధించగలిగే ప్రయోజనం ఏమీ లేదు."

మావో అనారోగ్యం

హాంకాంగ్, సెప్టెంబరు 8: అమెరికా, చైనా దేశాలు రాయబారుల స్థాయిలో వార్సాలో ప్రారంభించనున్న చర్చలు సఫలం కాగలవని ఆశిస్తున్నట్లు

విద్యాదర్శిని
చదువుకొనే పిలల్ను ప్రతివారిదగ్గర ఉండదగినది. ఖరీదు. వి. వి. పోస్టు ఖర్చులతోసహా రు. 5/- దొరుకుచోటు:
మూర్తి & వినాయకం.
పీటర్సుపేట్టు, మద్రాసు-14.

పెస్కాడారెస్ ద్వీపాలను విశ్వరాజ్య సమితి పాలనాధికారం క్రింద ఉంచాలని, ఆ ద్వీపాల ప్రజలకు తమ భవితవ్యం నిర్ణయించుకొనే స్వాతంత్ర్యం ఉండాలని బ్రిటిష్ లేబర్ పార్టీ జాతీయ కార్య నిర్వహకవర్గం ఈ రోజున ప్రకటించినది. చియాంగ్ కైషేక్ అధికారం నిలబెట్టడానికి ఆ ద్వీపాల రక్షణకు యుద్ధంలో దిగడానికి బ్రిటిష్ ప్రజలు అంగీకరించరని కూడా కార్యవర్గం ప్రకటించినది.

"దూర ప్రాచ్య సమస్య పరిష్కరించడానికి విశ్వరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనాకు ప్రవేశం కల్పించడం అవసరం" అని ఆ ప్రకటనలో ఉన్నది.

పార్టీ కార్యదర్శి శ్రీ మార్గన్ ఫిలిప్స్ వాయిదాపడు శ్రీ హ్యూ గెయిట్‌స్కెల్‌తో సంప్రతించిన తరువాతి కార్యవర్గంతీర్మానపు పై ప్రకటనచేశారు.

క్యోయింటాంగు ఆధీనంలోని ద్వీపాల భవితవ్యం విషయంలో "ప్రమాదకరమైన పరిస్థితి" ఏర్పడి నందుకు కార్యవర్గం ఆందోళన వెలిబుచ్చినది. ఈ విషయమై రాయబారుల స్థాయిలో చర్చలు ప్రారంభించడానికి అమెరికా చైనా అంగీకరించినందుకు హర్షం వెలిబుచ్చినది.

తీరప్రాంతంలోని దీవులపై ఆధిపత్యం చైనాకే ఉండాలని కార్యవర్గం ప్రకటించినది. ఆ దీవులనుంచి క్యోయింటాంగ్ సైన్యాలు వైదొలగేటట్లు చేయడానికి అమెరికాతో చర్చలు జరపమని బ్రిటిషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

అమెరికా వ్యాఖ్య

న్యూయార్కు, సెప్టెంబరు 9: కారణమేమీ లేకుండా కమ్యూనిస్టు చైనా జరిపిన సైనిక దుర్యల మూలంగా నే దూరప్రాచ్యంలో పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించినదని వైట్‌హౌస్ గతరాత్రి ప్రకటించినది. అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు శ్రీ కృశ్చేవ్ పంపిన లేఖపై వ్యాఖ్యానిస్తూ వైట్ హౌస్ పైవిధంగా ప్రకటించినది.

శ్రీ కృశ్చేవ్ లేఖను పరిశీలించిన తరువాత శ్రీ ఐసెన్‌హోవర్ సమాధానం పంపుతారని సమాచారశాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ చెప్పారు.

గ్వాదుర్ రేవు

కరాచీ, సెప్టెంబరు 8: గ్వాదుర్ రేవును మస్కట్, ఓమన్ సుల్తాన్ నేడుదయం పాకిస్తాన్ ప్రభుత్వానికి అప్పగించారు. పాకిస్తాన్ ప్రభుత్వం తరఫున కలాత్ డివిజన్ కమిషనరు అగాబుగల్ హమీద్ ఈ రేవును స్వాధీనం చేసికొన్నారు. ఇకనుంచి ఈ రేవు పాకిస్తాన్‌లోని మ్రాకాడి జిల్లాలో భాగంగా ఉంటుందని హమీద్ అన్నారు.

గ్వాదుర్ ప్రజలు పాకిస్తాన్ ప్రజలతో సమాన హక్కులను అనుభవిస్తారని పాకిస్తాన్ ప్రధాని శ్రీ సూన్ రేడియోలో మాట్లాడుతూ అన్నారు. ఈ రేవు బదిలీని స్థరించి ఆరు నెలలుగా సంప్రదింపులు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఈ రేవును తిమ అధీనం చేసినందుకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని, మస్కట్, ఓమన్ సుల్తాన్‌ను ఆయన అభినందించారు.

ఈ రేవు 1887 నుంచీ మస్కట్ సుల్తాన్ అధీనంలో ఉంది. ఇక్కడ ఉన్నవారిలో అధికులు బెలూచీలు.

చైనా పీపుల్స్‌రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ మావో సేటుంగ్

నేడు పెకింగులో చెప్పారు.

ప్రభుత్వాధిపాన వర్షసమావేశంలో శ్రీ మావో పైవిధంగా చెప్పారు.

"దూరప్రాచ్య సమస్యను పరిష్కరించాలని ఉభయపక్షాలు నిజంగా కోరినట్లయితే ఆ దర్యలవల్ల కొన్ని ఫలితాలు చేకూరవచ్చు"నని శ్రీ మావో అన్నారు.

క్రిందటి ఏడాది విరమించిన దర్యలను పునః ప్రారంభించాలని చైనా క్రిందటివారం ప్రతిపాదించినది. ఈ ప్రతిపాదనను అంగీకరిస్తూ ఫార్మోజా ప్రాంతంలో బలప్రయోగించే సంకల్పాన్ని చైనా విరమించుకోవాలని అమెరికా సూచించినది.

శ్రీ మావో ఇంకా ఇలా చెప్పారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించినది: "అమెరికన్ సామ్రాజ్యవాదులు చైనాకు చెందిన తైవాన్ వశపరచుకొనిగత తొమ్మిదివేళ్ళుగా ఆక్రమించి ఉన్నారు. కొలది కాలం క్రిందట తైవాన్ ఆక్రమించడానికి సేనలను పంపారు. ప్రపంచంలో అంతటా అనేక దేశాల్లో వందలకొలది సైనికస్థావరాలు నెలకొల్పారు.

"ఇవన్నీ కూడా అమెరికన్ సామ్రాజ్యవాదులమెడకు తగులుకొన్న ఉరితాళ్ళు. వీటిని వారే స్వయంగా తగిలించుకొన్నారు. ఒకచిలర చైనా ప్రజలకు, ఆరబ్ ప్రజలకు, ప్రపంచంలోని శాంతికాముకులకు అందికలేదు. అమెరికన్ దురాక్రమణదారులు ఆ ప్రదేశాలలో ఉన్నకొలది ఈ ఉచ్చులు బిగుసుకొంటవి."

డల్లెస్ వ్యాఖ్య

న్యూయార్కు, సెప్టెంబరు 8: కమ్యూనిస్టు చైనా కొత్తగా అమలు పరిచిన 12 మైళ్ళ పరిమితికి లోబడిన ప్రాంతీయ సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు ఉన్నంతమాత్రాన ఫార్మోజా సమస్యకురించి అమెరికా చైనా తలపెట్టిన రాయబారాలకు అవరోధం ఏర్పడరాదని విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ గతరాత్రి చెప్పారు.

ప్రాంతీయ సముద్ర పరిమితి 12 మైళ్ళకు పెంచడానికి అమెరికాకు హక్కులేదు, చైనాకు లేదని ఆయన అన్నారు.

క్యోయింటాంగ్ నౌకలపై దాడి

తైపే, సెప్టెంబరు 8: కూటడిలో ఉన్న క్విమూయ్ ద్వీపాలకు అమెరికన్ యుద్ధనౌకల రక్షణతో పరఫరా సాగిస్తున్న క్యోయింటాంగ్ నౌకలపై చైనా తీర ప్రాంతంలోని శతఘ్ని దళాలు ఈ వేళ కాల్పులు జరిపినవి. చైనా యుద్ధ విమానాలు దాడి సాగించినవి.

క్విమూయ్ ద్వీపంలో పరకులు దించుతున్న క్యోయింటాంగు నౌకపై నేటి అపరాహ్నం శతఘ్ని కాల్పులు జరిగినవి.

నిన్న చైనా హెచ్చరిక పాటించకుండా క్యోయింటాంగ్ నౌకలు మొదటిసారి పరఫరాలు సాగించినవి.

అయితే చైనా శతఘ్నిదళాలు అమెరికన్ యుద్ధనౌకలపై కాల్పులు జరపలేదు.

అమెరికన్ నౌకాబలంతో యుద్ధానికి దిగాలని చైనా కోరడం లేదని సైనిక పరిశీలకులు భావిస్తున్నారు.

క్యోయింటాంగ్ విమానాలు కూడా చైనా భూభాగంపై దాడి జరిపినవట.

నిన్న మధ్యాహ్నం రాత్రివరకు చైనా శతఘ్నిదళాలు మొత్తం 58,000 షెల్స్ క్విమూయ్ ద్వీపసమూహంపై ప్రయోగించినవని క్యోయింటాంగురక్షణశాఖ నేడు ప్రకటించినది.

అమోయ్‌పై శతఘ్ని కాల్పులు

హాంకాంగ్, సెప్టెంబరు 8: క్విమాయిద్వీపంలోని క్యోయింటాంగ్ శతఘ్నిదళాలు క్రిందటిగురువారంనుంచి చైనా భూభాగంలోని అమోయ్ ప్రాంతంపై కాల్పులు సాగిస్తున్నవని, విశేషమైన జనావాసం ఆక్రమించి సంభవించినట్లు నవచైనా వార్తాసంస్థ ఈ వేళ ప్రకటించినది.

క్వాంటుంగ్ రాష్ట్రంలో జరిగిన విమాన యుద్ధంలో రెండు క్యోయింటాంగ్ విమానాలు దెబ్బ తిన్నవట.

బ్రిటిష్ కార్మిక పక్ష నాయకుల సూచన

లండన్, సెప్టెంబరు 8: ఫార్మోజా.

గుండ్లకమ్మలో ప్రమాదం: 16 మంది దుర్మరణం

తెప్పలపై దాటుతుండగా అద్దంకివద్ద దుర్ఘటన

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, సెప్టెంబరు 9: అద్దంకి సమీపంలో గుండ్లకమ్మనదిలో 7వ తేదీ సాయంత్రం తెప్పల మీద వస్తున్న ప్రయాణీకులు 30మంది మధ్య ప్రవాహంలో తెప్పలు తలక్రిందులు కాగా మునిగిపోయారు. వీరిలో 14మంది కట్టుకు ఈదుకు వచ్చారు. మిగతా 16మందిలో ఆర్గురి శవాలు కన్పించాయి. తతిమా వారి జాడ తెలియలేదు.

ఈ 30 మందిలో 24 గురు పురుషులు, ముగుగు స్త్రీలు, ముగ్గురు పిల్లలు. వీరిలో పెళ్ళినుంచి తిరిగివస్తున్న 9 మంది ఉన్నారు. దనిపోయినవారిలో ఒక స్త్రీకూడా ఉన్నది. గుండ్లకమ్మకు నిన్నటినుంచి వరదలు వచ్చాయి. ప్రయాణీకులంతా తిమ్మాయపాలెం నుంచి అద్దంకి వస్తున్నారు. దారిలో ఈ దుర్ఘటన జరిగింది.

తెప్పలు నడిపే నలుగురిలో ఇద్దరు, ప్రయాణీకులలో 12 మంది గట్టుకు రాగలిగారు.

జాడ తెలియనివారికోసం అన్వేషణ సాగుతున్నది. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ వి. పి. రామారావు వెంటనే ప్రమాద స్థలానికి వెళ్ళి సహాయం అందజేసే ఏర్పాట్లు చేయించారు. పోలీసుఇన్‌స్పెక్టరు శ్రీ డి. బుల్లి అబ్బాయి ఒక షెరం పహాడు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గట్టుకురాగలిగినవారిలో ఒక స్త్రీ కూడా ఉన్నది. ఈ మొత్తం ప్రవాహంలో ఒక ఖాళీడబ్బా ఆసరాగా దొరికిందట ఆమె కోలుకుంటున్నది.

రాజ్యసభనుండి ప్రతిపక్షాల నిష్క్రమణ

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ధోరణిపట్ల నిరసనగా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: ఉత్తరప్రదేశ్ ప్రజలకు ప్రతిపక్షాలకుతమ అండ ఉన్నదని తెలపడంకోసం, రాజ్యసభలో ప్రతిపక్షాల సభ్యులు, ఇవాళ సభా కార్యక్రమంలోపాల్గొనకుండావెళ్లిపోయారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వపాలనలో ప్రజలు ప్రతిపక్షాలవారు కాదా అవస్థల పాలవుతున్నారని, వీరు ఆరోపించారు.

ఉత్తరప్రదేశ్ శాసనసభ సభ్యుల హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినందుకు, అఖిలపార్టీ సమావేశంలో నర్సయించిన ఆహార విధానాన్ని అమలు జరపకపోయినందుకు, ప్రభుత్వం రాజ్యసభకు సంజాయిషీ చెప్పకోవాల్సి ఉంటుందని, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రాజబహదూర్ గౌడ్ అన్నారు.

సభ్యులు, సభానిబంధనలను పాటించాలని, అధ్యక్షుని అనుమతి లేకుండా ఇట్లా ఆకస్మికంగా ఇటువంటి విషయాలు చర్చకు తేరాదని సభాధ్యక్షుడు డా. రాధాకృష్ణన్ చెప్పారు.

ఇవాళ ప్రశ్నోత్తరాల సమయం అయిపోగానే, డా. రాజబహదూర్ గౌడ్ నిన్న ఉత్తరప్రదేశ్ శాసనసభలో జరిగిన సంఘటనలనుగురించి రాజ్యసభలో చర్చ లేవదీయాలని ప్రయత్నించారు. ఈ సంఘటనలకు ప్రభుత్వం సంజాయిషీ ఇవ్వాలని శ్రీ గౌడ్ అన్నారు.

అధ్యక్షుడు: స్వల్పవ్యవధి ప్రశ్న రూపంలో గాని, ప్రతిపాదన రూపంలో గాని, హక్కుల తీర్మానాలద్వారా గాని విషయాలను చర్చకు తీసుకొనిరావాలంటే, అందుకు కొన్ని నిబంధనలున్నాయి. వాటిని పాటించాలి. సభలో చర్చకు తీసుకొనిరావాలంటే ముందుగా అధ్యక్షుని అనుమతి పొందాలి.

మార్కెట్ కార్యాలయంలో రు. 17 వేలు అపహరణ

ఒక ఉద్యోగి అరెస్టు: ఖమ్మం పోలీసుల దర్యాప్తు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఖమ్మంమెట్టు, సెప్టెంబరు 8: ధాన్యం మార్కెట్ కార్యాలయంలో రు 17 వేలు రొక్కం మాయమైంది. కార్యాలయానికి అవసరమైన సౌకర్యాలు సమకూర్చేందుకు ఈ డబ్బు నిల్వఉంచగా ఈ సంఘటన జరిగినట్లు తెలిసింది. పోలీసులు అనుమానంపై ఒక ఉద్యోగిని నిర్బంధంలోకి తీసుకున్నారు. దర్యాప్తు సాగుతోంది.

ఆంధ్ర భూమి తనఖా సహకార బ్యాంకుకు ప్రభుత్వం హామీ

గరిష్ఠ మొత్తాన్ని ఇంకా రు. 2 కోట్లు ఎక్కువ చేశారు

హైదరాబాదు, సెప్టెంబరు 9: ఆంధ్ర భూమి తనఖా సహకార బ్యాంకుకు హామీఇచ్చిన గరిష్ఠ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంకా రు. 2కోట్లు ఎక్కువ చేసింది.

సాలుకు నూటికి రు 6కు మించని వడ్డీ పదితిపై 25 సంవత్సరాలకు మించకుండా ఆంధ్ర భూమితనఖా సహకార బ్యాంకు జారీచేసే డిబెంచర్లకు ఈ హామీ వర్తిస్తుంది. అప్పుడప్పుడు బ్యాంకు పునఃధరించే డిబెంచర్లకు ఈ హామీ వర్తించదు.

ఆంధ్ర భూమి తనఖా సహకార బ్యాంకుకు హామీ ఇచ్చిన మొత్తాన్ని పూర్వ ఆంధ్ర ప్రభుత్వం 1956 సెప్టెంబరులో రు 6 కోట్ల 50 లక్షలకు ఎక్కువ చేసినప్పటికీ పాఠకులకు తెలిసినదే; ఇప్పుడు ఆ మొత్తాన్ని రు 7 కోట్ల 10 లక్షలకు పెంచుతున్నారు. ఇందుకు రాష్ట్ర శాసనసభ అనుమతి ఇదివరకే లభించింది.

హిందూస్తానీ, కర్ణాటక సంగీత సంప్రదాయాలు

డాక్టర్ కేస్కర్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: "ఉత్తరాది సంగీతము, దాక్షిణాత్య సంగీతము ఐక్యము చేయాలని నేను ఏ సందర్భంలోనూ అని వుండలేదు. ఈ రెండు గాన పద్ధతులున్నూ ఒకే తల్లి నుంచి ఉద్భవించినవి కాబట్టి పరస్పరమూ సాన్నిహిత్యము చెందాలనీ ఒకరు మరొకరి సౌందర్యాన్ని మెచ్చగలగాలనీ మాత్రమే నే నెప్పుడూ అభిప్రాయపడుతూ వచ్చాను," అంటూ డా. బి.వి. కేస్కర్, ఒక ప్రకటన

వారి ప్రకటన పూర్తి పాఠము: "ఔత్తరాహా, దాక్షిణాత్య సంగీత పద్ధతులు రెండూ మేళవించాలని నేను అన్నట్లుగా డా. సి. పి. రామస్వామి అయ్యర్ చేసిన ఒక ప్రసంగం నా దృష్టికి వచ్చింది. దీన్ని గురించి నాకు ఒకటి రెండు ఉత్తరాలు కూడా అందాయి కొట్టి, ఏ మైనా తప్పు అభిప్రాయం గనుక యీ సందర్భంలో వున్నట్లయితే అది దిద్దడం అవసరంగా తోస్తున్నది.

ఏ సందర్భంలోనూ కూడా నేను ఉత్తరాది సంగీతమూ దాక్షిణాత్య సంగీతమూ ఐక్యము చేయాలని ఉండలేదు. ఈ రెండు గాన పద్ధతులున్నూ, ఒకే తల్లినుంచి ఉద్భవించినవి కాబట్టి, పరస్పరమూ సాహిత్యము చెందగలగాలనీ, ఒకరు మరొకరి సౌందర్యాన్ని మెచ్చగలగాలనీ మాత్రమే నే నెప్పుడూ అభిప్రాయపడుతూ వచ్చాను. వీటిలో ఒక సాంప్రదాయం రెండవదాన్ని గురించి పరిదయం చేసుకొనే సందర్భంలో ఒకదాని ప్రభావం రెండవ దానిమీదకూడా ప్రసరించవచ్చు. ఈ లాటిది యిదివరకటినుంచీ జరుగుతూనే వచ్చింది. ఈ రెండు పద్ధతులకిన్నీ, సాన్నిహిత్య సంబంధము ఏర్పడాలనీ ఉంటే రెండున్నూ, మేళవించాలన్న అర్థము ఎన్నడూ కాదు. నిజానికి యీ రెండు సాంప్రదాయాలు జీవనదిగా అభివృద్ధి చెందింది. ప్రత్యేకమైన గాంభీర్యాన్ని చేకూర్చుతుంది.

ఈ పద్ధతులు మేళవించాలని నేను వాదించానన్న ఆపారం స్ఫురించేటట్లు ఏ విధంగానైనా ఉల్లేఖించటము జరిగి ఉంటే అది సరికాదు. ఇదికాక, సంగీతము కానికళ కాని మన ఇష్ట యిష్టాలమీదా ఉత్తివులమీదా ఆధారపడి అభివృద్ధి చెందదు. అవి వాటి ప్రత్యేక సాంప్రదాయాన్ని అనుసరించి, ఉద్వర్గాన్ని అనుసరించి సాగిపోతవి. ఒకవేళ హిందూస్తానీ సంగీత సాంప్రదాయానికీ, కర్ణాటక సంగీత సాంప్రదాయానికీ సమన్వయమైన సంబంధమే ఏర్పడేటట్లయితే, అది మనము ఎవరమూ వాంఛించినంత మాత్రముచేత సిద్ధించదు. కాలంతీటదే సంభవించగల పరిణామం అది. ఈ గాన సాంప్రదాయాలు మేళవించడానికి మేమే ప్రయత్నాలూ చేయలేదు. ఈ రెంటినీ ఒకే రంగం మీదికి దగ్గరగా తీసుకురావడానికి మాత్రము కృషి చేశాము. ఔత్తరాహా పద్ధతి దక్షిణాదా దాక్షిణాత్య సాంప్రదాయము, ఉత్తరాన గమనికకు గేవడానికి యత్నించాము. మా ఉద్దేశ్యంలో ఇది చాలా సముచితమైన దర్య. ఎందువల్లనంటే రెండు మహా తీర సాంప్రదాయాలన్నూ ఒకటొకటిని యింకొకటి గ్రహించుకోగలగాలి. ఇది పరస్పరమూ లాభకరము. దేశ యైక్యతి ఏర్పడటంలో ఇది తప్పకుండా మరొక సాధనం కాగలదు."

పర్కర్ నగర్‌లో పత్రికా కాగిత కర్మాగారం

పరదేశాలలో పరపతి పుడితేనె సాధ్యమట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: పర్కర్ నగర్‌లో పత్రికా కాగితం కర్మాగారాన్ని నెలకొల్పాలనే ప్రభుత్వ అభిమతమనీ, అందుకు వలసిన పరపతికోసం ప్రయత్నిస్తున్నామనీ వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇవ్వాళ లోక సభలో పకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఈ ప్రస్తావన వచ్చింది. పరిశ్రమల సహాయ మంత్రి శ్రీ ఎం. ఎం. షా అన్న దేశాలకు వెళ్లారనీ, పశ్చిమ జర్మనీ వెళ్ళి ఈ కర్మాగారం నెలకొల్పటానికి తోడ్పడేవారితో చర్చలు కొనసాగించవలసిందని వారిని కోరామనీ కూడా మంత్రి తెలియచేశారు.

ఈ సందర్భంలో, కర్మాగారం కట్టదలచిన ప్రదేశాన్ని సర్వే చేయించవలసిందనీ, అక్కడి నేల స్వభావాన్ని పరిశీలన చేయించవలసిందనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినట్లు ఉపమంత్రి శ్రీ సతీశ్ చంద్ర తెలిపారు.

అయితే ఇంకొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా ఈ కర్మాగార నిర్మాణం ఇతర దేశాలనుంచి దీర్ఘకాల వాయిదాలతో కూడిన పరపతి సంతృప్తికరమైన షరతులపై లభిస్తేగాని సాధ్యం కాదని అన్నారు.

భారత - పాకిస్తాన్ ప్రధానుల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

నల నిర్వంధాలను గురించి కూడా ప్రధాన మంత్రులు చర్చించవచ్చు. అయితే ఈ విషయంలో నిర్ణయం ఏమీ జరగకపోవచ్చు. కాని తమ తమ ప్రజలు ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులను ఒకరికొకరు తెలియజేసికొంటారని అనుకొంటున్నారు.

ఇప్పుడు జరిగే చర్చలలో ఒక మంచి విషయం ఏమంటే, శ్రీ సెహ్రూతో శ్రీ సూన్ సంప్రదించేందుకు పాకిస్తాన్‌లోని రాజకీయపార్టీల వేరే వ్యతిరేకంగా లేవు.

జమైకా ముఖ్యమంత్రికి బ్రిటిష్ పోలీసులవల్ల అవమానం

లండన్, సెప్టెంబరు 8: జమైకా ముఖ్యమంత్రి శ్రీ నార్మన్ మాన్లీ ఈవేళ పాడింగ్టన్‌లో తన దేశస్థులతో మాట్లాడుతూఉండగా బ్రిటిష్ పోలీసులు ఆయనను అవమానం చేశారు.

లండన్, జాతి సంఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలలో పాడింగన్ ఒకటి. తన దేశస్థులతో మాట్లాడకుండా పోలీసులు తనను నిరోధించారని శ్రీ మాన్లీ చెప్పారు.

"ఈలాంటి సంఘటన నా దేశంలో జరగవు. అయితు నిమిషాలయినా ఇలాంటిది జరగడాన్ని నేనుసహించను" అని ఆయన అన్నారు.

శ్రీ మాన్లీ ఆప్రాంతం దర్శించడానికి వెళ్ళినప్పుడు వెస్టు ఇండీస్ సమాఖ్య ఉపప్రధాని డాక్టర్ కార్ల్ లూకర్, బినియర్, బార్బడోస్ ప్రధాని డాక్టర్ హ్యూ కిమ్మిన్స్, పాడింగ్టన్ మేయర్, ఇతర అధికారులు ఆయన వెంట ఉన్నారు.

"మా దేశంలో (బ్రిటన్) మీరు రంగజాతులవారిపట్ల చూపుతున్న విచక్షణ చాలా అసహ్యంగా ఉన్నది. మీరు తెచ్చిపెట్టుకొన్న ఆధిక్యాన్ని సహించడానికి వీలు లేదనికూడా శ్రీ మాన్లీ అన్నారు.

పాడింగ్టన్‌లో బ్రిండ్జే వీధిలో రంగు జాతివారున్నివసించే మైదానంలో దుండగులు బాంబు ప్రేల్చారు. శ్రీ మాన్లీని పోలీసులు అవమానించిన ప్రదేశానికి కొలది గజాల దూరంలో ఈ సంఘటన జరిగినది. బాంబు ప్రేలి రంగుజాతివారి కుటుంబంలో భార్యాభర్తలకు, వారి సహాయార్థం వచ్చిన పోలీసు మన్నకు స్వల్పగాయ తెప్పినది. వారిని ఆస్పత్రిలో చేర్చారు.

"నలుగురు నీగ్రోలతో కలిసి రోడ్డు మీద వెళ్లుతున్నాను. ఒక సందు మలుపులో ఆగి నాకు ఫిర్యాదుచేసిన ఒకరి పేరు చిరునామా వ్రాసుకొంటున్నాను.

"ఒక పోలీసు మన్ వచ్చి, వీధుల్లో సభలు జరపడానికి వీలు లేదు. కదిలివెళ్లు; ఆగకు అని నన్ను అదలించాడు" అని శ్రీ మాన్లీ ప్రకటించారు.

బ్రిటన్‌లో జరుగుతున్న జాతి సంఘర్షణలు, నెగ్రో సమస్యలనుగురించి బ్రిటిష్ మంత్రివర్గం ఈ వేళ చర్చలు జరిపినది. ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ అధ్యక్షత వహించారు.

కామన్వెల్తు దేశాలు, వలస ప్రాంతాల ప్రజలు యథేచ్ఛగా బ్రిటన్‌కు రావడానికి ఉన్న స్వాతంత్ర్యాన్ని ఆరికట్టే నిర్ణయ మేమీ జరుగదని ప్రభుత్వం స్పష్టపరచినది.

పిఠాపురం హైస్కూలు

హైదరాబాదు, సెప్టెంబరు 9: తూర్పుగోదావరిజిల్లా పిఠాపురంలోని ఆర్. ఆర్. బి. హెచ్ ఆర్. హైస్కూలు రికగ్నిషన్‌ను ప్రజాక్షేమకుందృష్యారధ్రువ చేసినట్లు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ పాఠశాల నిర్వహణను ప్రజా వినియోగార్థ తమ ఆధీనం చేసికొంటున్నట్లుకూడా ప్రభుత్వం ప్రకటించింది.

విద్యార్థి హత్యాభియోగం

ముద్దాయి ఏదయ్యకు ఉరిశిక్ష

హైదరాబాద్, సెప్టెం 9: వెంకటేశం అనే 16 ఏండ్ల విద్యార్థిని హత్యచేసినందుకు ఏదయ్య అనేవానికి ట్రిప్లికేన్ సెషన్స్‌జడ్జి ఉరిశిక్ష విధించారు ఈ శిక్షను హైకోర్టు ధృవపరచవలసివుంది.

శవాన్ని పారిపెట్టి హత్యాసారం బయటపడకుండా చేయటానికి ప్రయత్నించినందుకు, ఇదే ముద్దాయికి 7 ఏండ్లు శిక్ష కారాగారవాసం విధించారు.

జంగయ్య, పీటయ్య అనే మరిద్దరు ముద్దాయిలను వదిలివేశారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వెంకటేశం హైదరాబాదులోని పారడైజ్ స్కూలులో చదువుకొంటున్నాడు. గోలికుడాలో బంధువైన శ్రీ నిరంజన్ రావు ఇంట్లోవుంటున్నాడు. అతని ముత్తవతల్లి శ్రీమతి హైమవతి నారాయణపురంలోవుంటూ వెంకటేశం సంరక్షణ బాధ్యతనిర్వహించుతుంది. గడచిన 22 న వెంకటేశం ముత్తవతల్లిని చూడబోయి రెండురోజులు వుండి హైదరాబాదుకు బయలుదేరాడు. హైదరాబాదులో మొదటి ముద్దాయి ఏదయ్యతో కలిసి కనిపించాడు.

వెంకటేశం, నారాయణపురంనుంచి వెళ్ళాక ముత్తవతల్లికి తన జాడకటు కనిపించలేదు. అవిడ వాటిని ఒక గదిలో సెలబోపాణంలో దాచింది. ఆ సంగతి ఆవిడకూ, అతనికీ, ఆవిడ కూతురికీ మాత్రమే తెలుసు.

వెంటనే ఆవిడ హైదరాబాదు వచ్చింది. వెంకటేశం కనిపించలేదు శ్రీ నిరంజన్ రావు, వెంకటేశం మొదటి ముద్దాయి ఏదయ్యతో కలిసి తిరుగుతూ వుండటం చూసినందున, ఏదయ్య ఇంటికివెళ్ళి వాకబు చేశాడు. ఏదయ్య భార్యవంటివున్న కొన్నివగలు తన వనని ముత్తవతల్లి గుర్తించింది. దాని మీదట ఆవిడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. చిలకలగుడా పోలీసు సబిన్‌స్పెక్టరు ముద్దాయిలు ముగ్గురినీ మెట్లగుడాలో అరెస్టుచేశారు.

అణుశక్తి సహాయంతో ప్రకృతికి కొత్తరూపం

[అణుశక్తి కిరణ ప్రసారాన్ని శాంతికాలపు అవసరాలకు వినియోగించడానికి, సోవియట్ యూనియన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన జీవశాస్త్ర భౌతిక పరిశోధనాలయం విస్తృతంగా పరిశోధన సాగిస్తోంది. ముఖ్యంగా జీవుల దేహాలలోని జీవకణాల నిర్మాణంపైన, అణుకిరణ ప్రసారం ప్రభావం ఏవిధంగా ఉంటుందో పరిశీలించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.]

మొక్కలూ, జంతువులలో మేలైన జాతులను సృష్టించే కృషియావత్తూ ఇటీవలిదాకా, రెండు ప్రధాన సాధనాలపై ఆధారపడిఉంది - అవి (1) జాతులు ఎన్నిక, (2) జాతిసాంకర్యం. ఈ పద్ధతులను మాత్రమే ఇంతవరకూ అనుసరిస్తూ ఉన్నందువల్ల, జీవజాలంపైన ఈ కృషి ప్రభావం పరిమితంగానే ఉంది. మానవుడు కోరిన తీరులో జీవజాతి పరిణామం అంతంత మాత్రంగానే ఉంది.

ఒక్కొక్క జాతీ, ముందు తరాలకు అప్పగించే వారసత్వపు లక్షణాలు దాని జీవకణంలోని కేంద్రంలో నిగూఢమై యున్నాయని, విజ్ఞానశాస్త్రం నిరూపించిన విషయం. అందువల్ల ఆ కేంద్రాన్ని కృత్రిమప్రభావానికి లోబరచి వాటిన్నుంచి ముందు ముందు ఉద్భవించగల మొక్కల పరంపరలో వారసత్వంగా స్వీకరించే వీ, ప్రయోజనకరమైనవి అయిన లక్షణాలను సృష్టించాలి. ఆ విధంగా కృత్రిమ ప్రభావం కలిగించడానికి సాధనాలు కనిపెట్టాలి. వారసత్వపు విధానంలో ఉన్న నిగూఢ తత్వాన్ని తెలుసుకోవడానికి ఇది ఒక మార్గం.

వారసత్వ లక్షణాలు మారతాయి

మానవులకూ, అనేక రకాల ఇతర జీవరాసికీ, అత్యంత ప్రమాదకరమైన విద్యుత్కిరణ ప్రసారం కొన్ని కొన్ని పరిస్థితులలో జీవకణాలపై పడినప్పుడు ఎంతో ప్రయోజనకరంగా పరిణమిస్తాయని నిరూపించ బడింది. విద్యుత్కిరణ ప్రసారంవల్ల జీవకణాల నిర్మాణంలో లాభకరమైన మార్పులూ వస్తాయి. ఇంగులో ముఖ్యవిషయం ఏమిటంటే, ఈ మార్పులు ముందు తరానికు వారసత్వంగా సంక్రమిస్తాయి జీవరాసుల వారసత్వ స్వభావాలను మార్చడానికి జీవజనిశాస్త్రానికి ఒక కొత్త సాధనం దొరికిందన్నమాట. అణు భౌతిక విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందడం, ఇటీవలి అణుశక్తి ఉత్పాదక యంత్రాలలో (రియాక్టర్లలో) మహా శక్తివంతమైన ప్రసారక సాధనాలు లభించడంతో ఈ కొత్తపద్ధతి ఆమోఘంగా పనిచేస్తోంది.

జీవకణంపై ప్రభావం తీసుకురావడానికి గామా కిరణాలు ఎక్స్‌రేలు, అతిశీఘ్ర గతిలో ప్రసరించే ఎలక్ట్రాన్‌లు, ప్రోటాన్‌లు, న్యూట్రాన్‌లు, బీటా కణాలు మొదలయిన అనేక రకాల విద్యుత్కిరణాలను వినియోగిస్తున్నారు.

జీవకణంలోని మూలకేంద్రంలోని రహస్యనిక మిశ్రమపదార్థాలను ఈ విధంగా విద్యుత్కిరణ ప్రసారానికి లోను చెయ్యడం ద్వారా ఆ జీవకణంలో నూతన స్వభావాలు పుట్టుకొస్తాయి.

జీవజని శాస్త్రంలో ప్రత్యక్ష ఫలితాలు

జీవకణంపై అణుకిరణ ప్రభావం కనిపెట్టడంతో, ప్రాణిజాతులన్నింటినీ ఎండడంలో కొత్తమార్గాలు ఏర్పడాయి. ముఖ్యంగా కుక్కగొడుగుల వంటి వాటిపైనా, బాక్టీరియా వంటి క్రుళిన ద్రవపదార్థాలలో ఉత్పన్నమయ్యే అల్పాతి అల్పప్రాణకణాల విషక్రిములవంటి) వాటిపైనా ఈ పద్ధతులు ప్రయోగించి నప్పుడు ఎంతో ఉపయోగకరమైన ఫలితాలు కనిపడ్డాయి. పెనిసిలై, ఆనే, కుక్కగొడుగు వంటి వాటిలోని, జీవకణాలపై, విద్యుత్కిరణాలను ప్రసరింపచేసినప్పుడు, కొత్తరకాలు పుట్టాయి. వీటినే కిరణప్రసారితప్త పరిణీత జాతులంటారు. (పెనిసిలై అంటే పెనిసిలిన్ ఉత్పత్తి చెయ్యడానికి ఆధారమైన కుక్కగొడుగులు జాతికి చెందినవి) ఈ కొత్తరకం జాతులనుంచి, పూర్వపు వాటిలోకంటే కొన్నివందల రెట్లు పెనిసిల్లిన్ ఉత్పత్తి చెయ్యవచ్చు. ఈనాడు సోవియట్ యూనియన్‌లోనూ, అనేక ఇతరదేశాలలోనూ, పెనిసిల్లిన్ పరిశ్రమలవారు, సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టిన ఈ కొత్తరకం కిరణప్రసారితి పెనిసిలైనే ఉపయోగించి పెనిసిల్లిన్ అధికంగా ఉత్పత్తి చేస్తున్నారు. పెనిసిల్లిన్ ఒక్కటే కాకుండా, స్ట్రెప్టోమైసిన్, బయోమైసిన్, టెరామైసిన్‌వంటి ఇతర ఆంటీ - బయొటిక్ - ఔషధాల విషయంలో కూడా అమూల్యమైన కొత్త జీవకణాలను సృష్టించి, ఉత్పత్తి సాగిస్తున్నారు. విత్తిశాలపైన విద్యుత్కిరణాలు ప్రసరింపచేస్తే, మేలైన మొక్కలు పెంచవచ్చునని కనుగొన్నారు. ధాన్యాలలో ఎక్కువపంట ఇచ్చేవీ, చెన్నుబలంకలవీ మొక్కల్ని పెంచడానికి కూడా విత్తిశాలను కిరణప్రసారానికి లోను చెయ్యవచ్చును. మేలైన టొమాటోలు పెంచవచ్చు. పువ్వుల మొక్కలూ ఇతర రకాల మొక్కలూ కూడా రోగాలు అంటకుండా పరిశోధనలు చెయ్యవచ్చును. ఇందు కొరకు విత్తిశాలను అణుశక్తి ఉత్పాదక యంత్రాలలో ఉంచుతారు, అప్పుడు శీఘ్రగతిలో ప్రసరించే న్యూట్రాన్‌లు, గామా కిరణాలూ వాటిపైకి ప్రసరించి, విత్తిశాలలో జీవకణాలలో మూలకేంద్రం నిర్మాణం మారిపోయి, ఆ తరువాత వాటినుంచి మొలిచే మొక్కలకు నుంచి లక్షణాలు కొత్తబలమూ అంకురిస్తాయి. సోవియట్ యూనియన్‌లో మొక్కలు పెంచేవారి సహకారంతో ఈ పరిశోధనాలయంవారు కొత్తరకాల విత్తిశాలను వేసి పరిశోధనలు సాగిస్తారు. కొత్తజాతి పట్టుపురుగులను, ఈవిధంగా పుట్టించడంలో ఈ పరిశోధనాలయం కొంతి విజయం సాధించింది. కొత్తజాతుల కోడిపెట్టలు, తేనెటీగలు పుట్టించడానికి పరిశోధనా ప్రయోగమూ సాగుతోంది.

వారసత్వంగా స్వభావాలను సంక్రమింపచేసే పదార్థాలు ఎటువంటివో కనిపెట్టడంతోపాటు, జీవశాస్త్రం కృషి చేస్తోంది.

అంటువ్యాధులను వ్యాపింపచేసే విషపదార్థం 'వైరస్' (Virus) అనేది అల్బుమిన్, న్యూక్లిక్ ఏసిడ్‌ల మిశ్రమం మాత్రమే అని తెలుసును. కాని, జబ్బులు వ్యాపించినప్పుడుపుట్టే వైరస్‌కి ఈ రెండింటిలో ఏది మూల కారణం?

ఈ పరిశోధనాలయంలో ఈ సమస్యను తేల్చడంతోపాటు అతి సూక్ష్మమైన ప్రయోగాలు జరుగుతున్నాయి. వైరస్‌లోనుంచి, రసాయనికంగా పరిశుద్ధమైన న్యూక్లిక్ ఏసిడ్‌ను విడదీసి, ఆరోగ్యకరంగా ఉన్న జీవకణంలోకి ఎక్కించారు. ఆ జీవకణంపైన అది పుట్టకురుపు మాదిరిగా పేరుకుని, ఆ జీవకణాన్ని జబ్బుస్థితిలోకి తెచ్చింది. దీన్నిబట్టి ఈ న్యూక్లిక్ ఏసిడ్, వారసత్వ లక్షణాలు సంక్రమింపచేసేవస్తువని తెలుస్తోంది. జీవకణంలోని మరి ఏ యితర పదార్థానికీ ఈ లక్షణంలేదని ప్రయోగాలవల్ల తెలిసింది.

న్యూక్లిక్ ఏసిడ్ కణాలపైనకిరణాలు ప్రసరింపచేసే, భారతి, రసాయనిక పరిణామాలు తీసుకువచ్చి, వారసత్వ లక్షణాలను కూర్చడానికి ఒక కొత్తపద్ధతిని కనిపెట్టాయి.

హైదరాబాదు, గుంటూరు, విజవాడ, రాజమండ్రి, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు లలో

నిలుపు ననుసరించి రాక !

మీ వాతలకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతి, వారిని సంప్రతించండి.

హైదరాబాదు : ప్రతినెల 10 వతేదీ (సా॥ 4—7-30) 27 వతేదీ (సా॥ 4-0—7-30) 28 వ తేదీ (ఉ॥ 7-30—మ॥ 12-30) తాజ్ మహల్ హోటల్, కింగ్ కోఠీరోడ్, ఫోన్ : 5591.

గుంటూరు: ప్రతినెల 11 (ఉ॥ 9-0 నుండి సా॥ 6) ఉదిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్ : 181

విజయవాడ; ప్రతినెల 12 వ తేదీ (ఉ॥ 7-30—12-30; సా॥ 4-0—6-0 వరకు) వెల్కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్ ఫోన్ : 286.

రాజమండ్రి: ప్రతినెల 18 (ఉ॥ 7-30 సా॥ 4) శాంతి నివాస్. ఫోన్ : 22-A

నెల్లూరు: ప్రతినెల 14 వ తేదీ (ఉ॥ 7-30—12-30) హోటల్ అజంతా, ఉంక్ రోడ్ ఫోన్ : 100

మదరాసు: ప్రతినెల 14 వ తేదీ (సా॥ 4—7-30,) 15 (ఉ॥ 7-30—12-30, సా॥ 4—7-30) మరల 26 వ తేదీ (ఉ॥ 10-30—12-30; సా॥ 4—7-30) 27 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 10-0) ఉడ్‌లాండ్స్ హోటల్ ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్ : 86461.

బెంగుళూరు: ప్రతినెల 16 వ తేది (ఉ॥ 7-30—12-30, సా॥ 4—7-30 మరల 25 (సా॥ 4—7-30) మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్ నెం. 5 సంపంగిటాంక్ రోడ్, ఫోన్ : 2161.

మైసూరు: ప్రతినెల 17 (ఉ॥ 7-30—12-30; సా॥ 4—7-30) ఇంద్రభవన్ హోటల్ దన్వంతరి రోడ్. ఫోన్. 590, వేళ తప్పకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

వీరి విలువైన వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు.

గుండెజబ్బు. నరములబలహీనత, అజీర్ణవ్యాధులు, మూలశంఖ. మూర్ఛ, బోదకాలు. రక్తదోషాలు, వాతరోగము, అతిసారములు భగందరం. అతిమూత్రం ఉబ్బసం బొల్లి.

ఇతర వివరములకు:

Navratna Kalpa Pharmacy,
Jullundur City (India)

మద్రాసు గౌడీయమఠంలో కృష్ణజయంతి ఉత్సవం— పెజావర మఠ అధిపతి శ్రీ విశ్వేశ్వరతీర్థ స్వామి, గౌడీయ మఠాధ్యక్షుడు శ్రీ భక్తివిలాసతీర్థగోస్వామి, గవర్నరు శ్రీ బిష్ణురాం మేధి, శ్రీమతి మేధి.

చైతన్య బోధనల ఉత్కృష్టత

గౌడీయ మఠాధిపతి వివరణ

మద్రాస్, సెప్టెంబరు 8 : ఆత్మశక్తి సశేషంచిపోవలసిన ఈనాడు ప్రపంచానికి పట్టిన దుర్గతి అని చైతన్య మహాప్రభువులు జరుగురు శ్రీ భక్తివిలాస తీర్థ గోస్వామి మహారాజ్ చెప్పారు.

ఇవ్వాళ ఉదయం గౌడీయ మఠం వద్ద పత్రికా ప్రతినిధులు వారిని దర్శించినప్పుడు స్వామి లోకంలో మతి ప్రచార ఆవశ్యకతను, చైతన్య బోధనల ఉత్కృష్టతనుగూర్చి వివరించారు.

"మన సంస్కృతి ఇతరదేశాలకు లేడావుంది. వానిని అనుకరించి ప్రయోజనం లేదు. మనదేశంలో అనేక మతాచార్యులు వచ్చారు వెళ్ళిపోయారు. అందరివలెనాకన్న శ్రీ చైతన్య మహాప్రభు మనమువకు రాజ్యానికి ప్రజలకు సేవ చేశారు. పూజాధికారం జన్మహక్కు అనిచెప్పారు. పరామక్రమ ధర్మానికి నూతన నిర్వచనం చేశారు. శ్రీచైతన్యుని జీవితం చూసి ద్వేషానికి విరుగుడు ప్రేమ చూపటమేనని నిరూపణ అవుతుంది. ఈనాడు ప్రభుత్వాలు వారు హిందూ సంస్కృతి అనుకునే వాని గూర్చి విపరీంగా ఖర్చు పెట్టుతున్నారు. కాని అసలు సంస్కృతిమతి మే. అందుకు పైసా ఖర్చుచేయటంలేదు. భారతీయ సంప్రదాయంగా మనకు చిరకీర్తి మిగిలేది మతిమేనని ప్రజలకు తెలియజెప్పాలి. మతిం అపహరూపీ వ్యవహరంకాదు." అని స్వామీజీ చెప్పారు.

జాతుస్మరణకు, భజనలకు లేడావుంది. భజనలు కేవలం ఆడంబరంతో కూడి వుంటాయి. పూజ లేక ప్రార్థన చేసేముందు ఎవరిని, ఎల్లా ఎవరిద్వారా పూజించాలో నిర్ణయించుకోవటం అవసరం. అప్పుడుగాని లీలమైనామ స్మరణ సాధ్యంకాదు" అని కూడా శ్రీ త్రిదండిస్వామి అన్నారు.

మఠాలు, ధర్మసంస్థలకు తమ నిధులను బ్రాహ్మణ భోజనాలకు, మేళతాళాలకు వినియోగించకుండా గ్రంథ ప్రచురణకు మతి ప్రచారానికి వినియోగించాలని చెప్పారు.

అఖిలభారత సాధుసంఘం గూర్చి అడుగగా అల్లాంటి సంఘం తమకు ఇష్టంలేదని స్వామీజీ అన్నారు.

'తప్పులెన్నటంకోసం కేరళకు రాలేదు'

కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

క్విలన్, సెప్టెంబరు 6: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేటి రాత్రి పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, ఏదో 'మామూలుగా చూచిపోవటానికి మాత్రమే' కేరళకు వచ్చానని, ప్రతి విషయాన్ని వివరంగా పరిశీలించేందుకు తమకు అవకాశం లేదనీ తెలియజేశారు.

యథార్థవిషయాలనుగురించి దర్యాప్తు జరపటంకోసం కాంగ్రెస్ అధ్యక్షుడు కేరళకు వచ్చినట్లు కొందరు భావిస్తున్నారని ఒక విలేఖరి తెలుపగా శ్రీ ఢేబర్ పెద్దఎత్తుగా చెప్పారు.

కేరళలో కొన్ని పరిణామాలు గోదరించాయనీ, వాటిని గురించి ఆలోచిస్తున్నానని కూడా వివరించారు.

పరిపాలన నిష్పక్షపాతంగా జరుగుతున్నదనే భావం ప్రజల్లో కలుగజేయటానికి, ప్రభుత్వం తమ విధానాలను పునఃపరిశీలించి, వఖరిని మార్చుకోవాలని, కాంగ్రెసు అధ్యక్షుడు సూచించారు.

"ప్రస్తుత పరిస్థితిలో కాంగ్రెస్ చేయవలసినదేమిటి? అన్న ప్రశ్నకు సమాధానం యిస్తూ, తప్పుత్రోవతొక్కిన ప్రజలను, సరిఅయిన పంథాకు తిరిగి మార్చవలసి ఉన్నదన్నారు.

కేరళ ముఖ్యమంత్రితో జరుగనున్న సమావేశంలో కేరళ స్థితిగతులను గురించి తమ అభిప్రాయాలను ఆయనకు తెలియజేసానని కూడా శ్రీ ఢేబర్ చెప్పారు.

కె. శే. కె. వివేకానందమూర్తి

గుడివాడ, సెప్టెంబరు 4 : ప్రముఖ చిత్రకారుడు శ్రీ కె. వివేకానందమూర్తి మొన్న చనిపోయారు. వీరి వర్ణచిత్రాలు రాష్ట్రకళా ప్రదర్శనలో ప్రథమ బహుమానాలు గడించాయి వీరి రేఖా చిత్రాలు తిరుగు వారపత్రికలలో ప్రచురితమవుతుండేవి.

(స్వ. వి.)

నాగార్జునసాగరం ప్రాజెక్టుకు ఎక్కువ డబ్బు సమకూర్చే కృషి

ఈనెల 20 న సమాలోచనలు

హైదరాబాదు, సెప్టెంబరు 8: నాగార్జునసాగరం ప్రాజెక్టుకు ఇప్పటికంటే ఎక్కువడబ్బు కేటాయించవలసిన అవసరాన్ని ఈ నెల 20 న, ప్రణాళికల నిర్వాహక సంఘానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రాజెక్టు నిర్వహణాధికారి శ్రీ ఎస్. చక్రవర్తి వివరిస్తారు. ప్రాజెక్టు పనికి కేటాయించినదు 7 కోట్లలో రు 8 కోట్లు కిందటి నెల వరకూ అంటే ఈ సంవత్సరం మొదటి నాలుగునెలల్లో ఖర్చయినవి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో రు 30 కోట్లూ, 1968 లో గాను 60 కోట్లూ ఈ ప్రాజెక్టుపనికి ఖర్చు చేయవలసిఉన్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలానికి కేటాయించిన రు 30 కోట్లుకాక ఇంకా రు 20 కోట్లు కేటాయిస్తేగాని 1968 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తికాదు. చివరి రెండు సంవత్సరాలలో రు 60 కోట్లు ఖర్చు చేయడం సాధ్యంకాదు. అందువల్ల ఇప్పుడు కేటాయించిన దానికంటే ఎక్కువడబ్బు కేటాయించవలసినదిగా కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం అడుగుతోంది.

నాగార్జున సాగరంవద్ద నిర్మిస్తున్న వసతిగృహం మొదటి అంతస్తు ఆక్టోబరు నాటికి రాయగలదని అంటున్నారు. ఆసుపత్రిభవనం పూర్తిఅయినది. విద్యుచ్ఛక్తియం వచ్చేజనవరి ఆఖరుకు తియారవుతుందట. మూర్ల నుంచి నాగార్జునసాగరంకు రైలుమార్గం నిర్మాణం పూర్తిఅయితా, రైలుపట్టాలనిర్మాణం హైదరాబాదులో ఇంకా జరుగుతున్నందున రైలుమార్గం ఇంకా ఉపయోగంలోకి రాలేదు.

నాగార్జునసాగరం ప్రాజెక్టు వల్ల మునిగిపోయిన కొన్ని గ్రామాలలోని ప్రజలకు పునఃకల్పనగుంట ఆదివిలోనూ, నందికొండ తిరిగిర గ్రామాల వారికి అడివిదేవరపల్లి ఆదివిలో నూ నివాసమేర్పాటు చేసారు. నిర్వాసులకు చేయవలసిన సౌకర్యాలూ, ఇవ్వవలసిన భూములనుగురించి అధికారులు దర్పలు జరుపుతున్నారు.

కంట్రాక్టర్లకు డబ్బు చెల్లింపు

ఇవ్వవలసినదానికంటే ఒకరికి ఎక్కువ ఇచ్చారట

హైదరాబాదు, సెప్టెంబరు 8: నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో పునాదుల తిప్పకంపని జరిపించిన ఒక కంట్రాక్టరుకు ఇవ్వవలసిన దానికంటే రు 80 వేలు ఎక్కువ ఇచ్చినట్టు ప్రాజెక్టు అధికారులు ఇప్పుడు కనుక్కున్నారు. అందుకు కారకుడైన సూపర్వైజరును ఉద్యోగంనుంచి తొలగించి, ఇతర ఉద్యోగులను పంజాయిషీ అడిగి మిగతా దర్యాప్తు జరిపిస్తున్నారు.

వాస్తవంగా చేసినపనికంటే ఎక్కువ పని జరిగినట్టు, తిప్పకంపని లెక్కలను తనిఖీ చేసిన సూపర్వైజరు లెక్కను ఆమోదించాడట, పైగా కంట్రాక్టరుకు రు 80 వేలు లభించినవి. ఇంకో సూపర్వైజరు ఆ లెక్కలను మళ్ళీ తనిఖీ చేసినప్పుడు ఈ తప్పుడు లెక్కలు బయట పడినవట దీని ఫలితంగా ప్రాజెక్టు పనిని ఉన్నతాధికారుల చేతి ఇంకా ఎక్కువగా అజమాయిషీ చేయించే సంగతిని ప్రాజెక్టు అధికారులు ఆలోచిస్తున్నారు.

ప్రాజెక్టు పని అజమాయిషీకి వంతత్సరంన్నర కిందట ఒక సూపరింటెండింగ్ ఇంజనీరును నియమించారు, అతని అధీనంలో కొంతి సిబ్బందిని నియమించారు. తనిఖీ చెయ్యడం, అజమాయిషీ చెయ్యడం అతని విధులని అనడమే తప్ప వివరాలను తేలలేదు. పైగా అజమాయిషీ చేసే సూపరింటెండింగ్ ఇంజనీరుకంటే నిర్మాణం పనిజరిపిస్తున్న సూపరింటెండింగ్ ఇంజనీరుకు ఎక్కువ వేతనం కావడంవల్ల వారిదికి మధ్యా అభిప్రాయభేదాలువస్తాడినవట. అజమాయిషీ చేస్తున్న ఇంజనీరును ఇవళే శ్వరం సూపరింటెండింగ్ ఇంజనీరుగా యాదు తెలుగు కిందట బదిలీ చేశారు.

అస్పృశ్యతా నివారణ

చట్టాన్ని కఠినంగా అమలు పర్చాలని ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: అస్పృశ్యతను పాటించినవారికి శిక్ష విధించే చట్టాన్ని కఠినంగా అమలు పరచవలసినదిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది. 1955 నాటి ఈ చట్టం ప్రకారం అస్పృశ్యతను పాటించిన వారిపై ప్రభుత్వమే అభియోగం తేలటానికి అవకాశముంది.

దేశీయాంగమంత్రి పండిత గోవింద వల్లభపంత్, పార్లమెంటు సంప్రదింపుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

అస్పృశ్యతను నిర్మూలించటానికి, చట్టం కొన్నిచోటల సిన్నన్ని అధికారాలను యిచ్చిందని వివరించారు. అందరూ అప్రమత్తులుగా ఉంటూ, యింకా యిని ఎక్కడెక్కడ ఉన్నవి గమనించటం ముఖ్యమనీ, ఫలితంగా అస్పృశ్యత ఉన్నదనీ తెలుసుకునే పక్షంలో, దానిని నిర్మూలించటానికి, నిర్దిష్టమైన చర్యలను తీసుకోవటానికి అవకాశం ఉంటుందనీ దేశీయాంగమంత్రి సూచించారు. ఈ విషయంలో ఆలస్యాన్నిగానీ, బలహీనాన్నిగానీ చూపరాదని వీరు స్పష్టం చేశారు.

దేశీయాంగ వ్యవహారాలశాఖ సహకారంతో, గిరిజనులు, తిరిగిర నిమ్నజాతులు నివసించే ప్రాంతాల్లో, 48 ప్రత్యేక బహుళార్థసాధక పథకాలను సమాజ అభివృద్ధిశాఖ ప్రారంభించింది. ఇందులో కొలుగు ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటుకానున్నాయి.

ఏటా 700 టన్నుల పచ్చళ్ళ ఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6 : భారతదేశంనుంచి ఏటా 700 టన్నుల పచ్చళ్ళు విదేశాలకు ఎగుమతి అవుతున్నట్టు ఒక ప్రకటనజరిగింది. వీటి విలువ రు. 1225 వేలు.

ఈ పచ్చళ్ళ ఎగుమతులను అభివృద్ధి పరచటానికి ప్రభుత్వం అనేక చర్యలను సూచిస్తోంది.

నాటక కళాపోషణ: రంగారెడ్డి విజ్ఞప్తి

వరంగల్లులో నాటక మందిరం ప్రారంభం

వరంగల్లు, సెప్టెంబరు 8: నృత్య, నాటక మందిరానికి శ్రీ పీడతిల రంగారెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేస్తూ నాటక కళను జమీందారు పోషించేరోజులు గతించాయని, ప్రజలే ఇప్పుడు పోషించాలని విజ్ఞప్తి చేశారు. నాటకకళ ప్రాముఖ్యం వివరించారు. కళల అభివృద్ధిదేశాభివృద్ధిని నిరూపిస్తుందన్నారు. నాటక అకాడమీని నెలకొల్పిన ఉద్దేశం తెలిపారు. నాటకాల ద్వారా ద్వితీయ ప్రణాళికకు ధనం సేకరించవచ్చన్నారు. శ్రీ అప్పారావు నాటక కళ చరిత్ర తెలిపారు. శ్రీ కృష్ణ మాట్లాడుతూ నాటక మందిరాల ఏర్పాటు ప్రస్తావించారు. రాష్ట్రాన్ని విదుమండలాలుగా విభజించాలని సూచించారు.

గుడివాడ, సెప్టెంబరు 8: పుర పాలక సంఘానికి 10 వ వార్డునుంచి గొర్ల రాజగోపాలరావు 180 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

మిగతా సిబ్బంది పని చేసున్నది. అజమాయిషీ పనిచేసే అవలసిన సూపరింటెండింగ్ ఇంజనీరుకు ఇంకా ఎక్కువ స్వేచ్ఛ ఎక్కువ అధికారాలూ ఇస్తే తప్ప అజమాయిషీ సరిగ్గా జరగదని అంటున్నారు.

ప్రాజెక్టు నిర్మాణం పనిలో ఇంకా అవ్యవస్థా లేమైనా జరిగినవేమో విచారణ జరిపించడం అవసరమని ఈ సంఘటన కారణంగా అధికారవర్గాల వారు భావిస్తున్నారు.

కొడంబాకం స్టేషన్‌లో దోపిడీ

సహాయ స్టేషన్ మాస్టర్‌కు గాయాలు

మద్రాసు, సెప్టెంబరు 9: నిన్న మధ్యాహ్నం 1-30 లకు ఆరుగురు సాయుధులై కొడంబాకం రైలుస్టేషన్‌లో ప్రయాణీకులను బెదిరించి వారు విలువగల వస్తువులను దోచుకున్నారు.

అంగులో ఇద్దరు, సహాయంకోసం టెలిఫోను చేయటానికి ప్రయత్నించిన సహాయ స్టేషన్‌మాస్టరుమీదపడి కత్తితో పొడిచారు. మిగిలినవారు టెలిఫోను తీగలను తెగగొట్టారు.

ఎలెక్ట్రిక్ రైలు సేవనులో ప్రవేశించివుండిన సాయుధ దుండగీండ్రు డ్రైవరు గదిలో ప్రవేశించి ఆయనను బయటకు త్రోసివేశారు.

ఆ ముఠాలో ఒక రిద్దరు డ్రైవరును బంధించి మిగిలినవారు పాట్ ఫారం మీద ప్రయాణీకులపై పడి బెదిరించి డబ్బు, వస్తువులను గుంజుకున్నారు. కొద్ది నిముషాలపాటు వారు విరివిహారం చేసినా రైల్లోవున్న 800 మంది ప్రయాణీకులు గ్రుడ్డు వప్పగించి చూస్తూవున్నారు.

వారి పనిని ముగించుకొని దుండగీండ్రు వెళ్లినతరువాత డ్రైవరు రైలును ముందుకు తీసుకొనిపోయాడు.

సంఘటన జరిగిన కొద్దిసేపట్లో పోలీసులువచ్చి అనుమానంమీద ఒకరిని అరెస్టు చేశారు:

సేవనుకు ఎదురుగా ఇంట్లోవున్న పెద్ద స్టేషన్ మాస్టరు ఈ గందరగోళం విని వచ్చిచూడగా రైల్వే వార్తాప్రసార మార్గాలను తెగగొట్టేటట్లు చూచారు. వెంటనే రైల్లో మాంబళం సేవనుకువెళ్లి అధికారులకు ఈ సంగతి తెలియజేశారు. వెంటనే రైల్వే అధికారులు పోలీసు అధికారులు వచ్చారు.

గాయపడిన సహాయ స్టేషన్‌మాస్టరు శ్రీరామానుజం పాయర్‌కు ఎగ్మూర్ రైల్వే ఆస్పత్రిలో చికిత్సచేశారు. రాత్రిఅంతా స్టేషన్‌ను సాయుధ పోలీసులు కాపలా కాశారు. ప్రయాణీకులలో డజన్‌మందికి కూడా స్వల్పంగా గాయాలు తగిలినట్లు తెలుస్తోంది.

మహానందలో పడవ ప్రమాదం

కటిహార్, సెప్టెంబరు 8: కటిహార్ జిల్లాలో ధేర్యాగ్రామంవద్ద గత శుక్రవారం వరదలోవున్న మహానంద నదిదాటుతూ పడవ ఒరిగి ఒక కుటుంబం మునిగిపోయింది. భర్త, భార్య ఇద్దరు కుమార్తెలతో పాలలనుండి ఇంటికి తిరిగి వస్తూండగా ఈ సంఘటనజరిగింది. దరిమిలావారి శవాలు కనిపించాయి.

గురువారంనాడు మణిహారి జిల్లా, రఘేలీ గ్రామంలో ప్రమాద వశాత్తు 9 ఏళ్ళ కుర్రాడు బావి నీటిలో నిండివున్న గుంటలో పడి మునిగిపోయాడు.

అస్పత్రులకు ఓషధుల సరఫరా

దేశీయ వైద్యశాఖ పథకం

హైదరాబాదు, సెప్టెంబరు 8: రాష్ట్రంలోని యూనాని ఆయుర్వేద ఆస్పత్రులకు కావలసిన ఓషధులను సరఫరా చేసేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేశీయవైద్యశాఖ ప్రయోగాత్మకంగా మూలికలతోటలను పెంచాలని నిశ్చయించారు. దీనికిగాను ముందు రు 20 వేలు, శాలీనా 10 వేలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ యత్నం కొనసాగితే ఇతర రాష్ట్రాల అవసరాలను ఈ ఓషధ వనాన్ని వృద్ధి చేయదలచారు.

ఇందు నిమిత్తం నగరు శివారులో దందూలాల్ బారాదారివద్ద పది యకరాల స్థలమును సంపాదించి అందులో రు 80 వేలఖర్చుతో ఒకభవనం ఏర్పాటు చేస్తున్నారు. ఈ భవన నిర్మాణం సంవత్సరాంతానికి పూర్తికావచ్చునను కుంటున్నారు. ఈ ఓషధ వనమునకు హకీం యూసఫ్ హుస్సేన్‌ఖాన్‌ను సూపరింటెండెంటుగా నియమించారు.

సభలు - సమావేశాలు

మదరాసు, సెప్టెంబర్ 9: భారత చార్టర్డు అకౌంటెంట్ సంస్థ మదరాసు ప్రాంతి మండలి 7 వ వార్షికోత్సవం సందర్భమును 10 తేదీ బుధవారంసాయంత్రం 5-30 గం జార్జిటవున్, ఆర్మీనియన్ వీధిలోని గోఖలేహాలువద్ద శ్రీ కె. సంతానం ఉపన్యసిస్తారు.

భారతీ ఉత్సవాలు 11, 12 తేదీలలో త్యాగరాయనగర్, వాణీమహాల్ వద్ద జరుగుతాయి. ఉత్సవాలను శ్రీ భక్తవత్సలంప్రారంభిస్తారు. శ్రీ కె. సంతానం అధ్యక్షత వహిస్తారు.

11 తేదీ సాయంత్రం 5-30 శ్రీమతి ఎస్. అరికి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమౌతుంది. శ్రీ ఆకూరు అనంతాచారి స్వాగతం చెప్పిన తర్వాత శ్రీ భక్తవత్సలం ఉత్సవాలకు ప్రారంభోత్సవం జరుగుతాయి. శ్రీ పి. కల్యాణసుందరం సందేశాలు వినిపిస్తారు. శ్రీ కె. సంతానం అధ్యక్షోపన్యాసానంతరం శ్రీ ఎ. జి. వెంకటాచారి సర్వశ్రీముందయం శ్రీనివాసాచారి, పి తిరుకూరు సుందరం పిళ్లే సంగీత బ్రహ్మణ్యం, ఆచార్య ఎ. శ్రీనివాస రాఘవన్‌లను పదస్యులకుపరిచయంచేసిన తర్వాత వారికి సత్కారం జరుగుతుంది.

పాఠశాలకు రు. 4 వేలు విరాళం

అక్కినేని వెంకటరత్నం ఔదార్యం

చినఓగిరాల, సెప్టెంబరు 8: జోర్డు ప్రాథమిక పాఠశాలకు శ్రీ అక్కినేని వెంకటరత్నం రు 4 వేలకు ఒక స్థలం కొని దానపత్రంవ్రాసి జిల్లాబోర్డుకు ఇచ్చారని గ్రామపంచాయతీ అధ్యక్షులు శ్రీ బండి వెంకటకృష్ణయ్య తెలుపుతున్నారు.

అస్పత్రిలో చేరిన ఖైదీ పరారీ

రాజమండ్రి, సెప్టెంబరు 8: చికిత్సకోసం ప్రభుత్వాస్పత్రిలో చేరిన ఖైదీ జి. సత్యనారాయణ నిన్న తప్పించుకుపారిపోయాడు.

కస్తూరి

ప్రత్యేక ఆకర్షణ గల పరిమళ ద్రవ్యము

జేబురుమాలులో ప్రతినిత్యంవాడుటకు వనంద్రైన పరిమళద్రవ్యము

బ